APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | శనివారం | 04 ఏప్రిల్ 2026 | సంపుటి : 17 | సంచిక : 206 | పేజీలు : 12 | వెల : 5/-




## జీహెచ్ఎంసీకి రూ.వెయ్యి కోట్ల రాబడి

2లో

## రిపోర్టర్లు కావలెను


తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

**96765 49223**

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత



- సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై ఎక్స్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శలు
- రేవంత్ రెడ్డి దిగిపోవాలనేది ప్రజలందరి ఆకాంక్షగా వెల్లడి
- ప్రజలు మళ్లీ మార్పు కోరుకునే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యలు
- ప్రాణహిత జలాల వాడకంలో ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని ధ్వజం
- రానున్న రోజులు కాంగ్రెస్‌కు గడ్డుకాలమేనని జోస్యం
- ఈ నెల 13న జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతారని ప్రచారం

**జగిత్యాల, నీలగిరివార్త :**

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన

మిగతా 2వ పేజీలో...

## కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

### ఆరు గ్యారెంటీల అమలుపై అసత్యాలు



- తెలంగాణలో అమలు కాని పథకాలపై ప్రచారమా?
- సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- ఇది క్షమించరాని మహాపరాధమన్న కేంద్రమంత్రి
- ప్రజలను మోసం చేసే యత్నమని ఘాటు విమర్శలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి



మిగతా 2వ పేజీలో...



## 'ఫీజు'లు కూడా ఇవ్వలేని కాంగ్రెస్

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు
- గిరిజనుల రిజర్వేషన్లు తాము పెంచామని వెల్లడి
- తండాలను పంచాయతీలుగా మార్చామని స్పష్టం
- ప్రజల సమస్యలను పరిష్కరించని రేవంత్ సర్కార్
- ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం దగా
- విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం

**నారాయణపేట, నీలగిరివార్త :**

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి

మిగతా 2వ పేజీలో...

## మళ్లీ టీఆర్ఎస్సా!

- కవిత కొత్త పార్టీపై చర్చోపచర్చలు
- పాత పార్టీతో కొత్త అ'జెండా'పై ప్రచారం
- బాపు బాటలోనే బిడ్డ ప్రయాణమా?
- రాజకీయ వర్గాల్లో కొనసాగుతున్న చర్చ



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ రాజకీయాల్లో కవిత తెలివిగా అడుగులు వేస్తున్నట్లుగా ఉంది. టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించుకోవడం ద్వారా రాజకీయంగా సులువుగా ప్రజల్లోకి వెళ్లడానికి మార్గం సుగమం చేసుకుంటున్నారని ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థం అవుతోంది. కెసిఆర్ వదులుకున్న టిఆర్ఎస్‌నే సొంతం చేసుకుని తెలంగాణ శక్తిగా ఎదగాలని చూస్తున్నట్లు అర్థమవుతోంది. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఖాళీగా ఉందని.. దానిని ఎవరైనా వాడుకోవచ్చని చెప్పారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం రోజు.. అమరవీరుల

మిగతా 2వ పేజీలో...



## మేడారంలో తీవ్ర విషాదం

- రాతి కట్టడం కూలి బాలుడికి గాయాలు
- ఆస్పత్రి తీసుకెళ్లగా కాలు తీసేసిన వైద్యులు
- బాధితుడు పూజారి రమేశ్ కుమారుడే

2లో



## మరో మూడు రోజులు పార్లమెంట్

- 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం
- మహిళా రిజర్వేషన్, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా

మిగతా 2వ పేజీలో...

## 'టెక్స్‌టైల్స్'లో తెలంగాణ అగ్రగామి

- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారిని ప్రోత్సహిస్తాం
- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్

మిగతా 2వ పేజీలో...





## రైతు భరోసాకు నిధుల వేట!

నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం

రెండో విడత రైతు భరోసాకు ప్రభుత్వం సన్నాహాలు

సుమారు రూ.2,650 కోట్లు అవసరమని నిర్ధారణ

2లో

## ఇప్పుడైనా వంద సీట్లు గ్యారంటీ!

- బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు
- బిజెపిలో రాముడి పేరిట రాజకీయం
- ఈ పార్టీలకు కాలం చెల్లినట్లే
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కమార్ గౌడ్



**మంచిర్యాల, నీలగిరివార్త :**

తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని,బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు

మిగతా 2వ పేజీలో...

## మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా

- భారత్ దాడులు చేస్తే బుద్ధి చెబుతామని హెచ్చరిక
- భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాకిస్తాన్
- భారత్ రెచ్చగొడుతోందని ఆరోపణలు
- పాక్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన భారత్

2లో

## యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

- ఎప్‌స్టీన్ అంశంపై దర్యాప్తులో తప్పిదాలున్నట్లు ఆరోపణ
- ఆమెను పదవి నుంచి తొలగించినట్లు ప్రకటించిన వైట్‌హౌస్
- న్యాయశాఖలో మరిన్ని మార్పులకు ఛాన్స్

2లో



## అమరావతికి ప్రత్యేక పిన్‌కోడ్

- తపాలా శాఖ సమాచారం

**అమరావతి, నీలగిరివార్త :**

రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకంతో ఈ బిల్లు.. ఒకటి రెండు రోజుల్లో గెజిట్‌గా మారనుంది. ఈ క్రమంలో అమరావతి నూతన రాజధానికి త్వరలోనే సరికొత్త పిన్‌కోడ్‌ను తపాలా శాఖ విడుదల చేయనుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతిగా భారత తపాలా శాఖ ద్వారా అధికారికంగా గుర్తింపు లభించనుంది. రాజధాని ప్రాంతంలో జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి ఇప్పటికే భూమిని సేకరించినట్లు వెల్లడించింది. ఈ జీపీఓ నిర్మాణం

మిగతా 2వ పేజీలో...

## కొత్త అస్త్రం జల ప్రవేశం!

- భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం
- అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' విశాఖలో జలప్రవేశం
- ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్




**విశాఖపట్నం, నీలగిరివార్త :**

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. కార్యక్రమంలో సీడీ ఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ, చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు. 149 మీటర్ల

మిగతా 2వ పేజీలో...

## మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

2లో

# దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

**మహబూబ్ నగర్, నీలగిరివార్త :** బీసీలకు,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీమంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్లు మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గోర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రివర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు

- వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం
- మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి

అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు. రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు



సమాన అవకాశాలు కల్పించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

# జీహెచ్ఎంసీకి పెరిగిన ఆదాయం

## నిర్మాణ అనుమతులతో రూ.వెయ్యి కోట్ల రాబడి



**హైదరాబాద్, నీలగిరివార్త :** నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా జీహెచ్ఎంసీకి ఆదాయం పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.1,172.08 కోట్ల ఆదాయం వచ్చినట్లు జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు. మొత్తం 2,427 ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. కేవలం 2025 మార్చిలోనే 15,536 నిర్మాణాలకు జీహెచ్ఎంసీ అనుమతులు మంజూరు చేసింది. మరోవైపు 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీకి రూ.1,138.44 కోట్ల ఆదాయం వచ్చింది. గతేడాదితో పోలిస్తే ఈసారి రూ.34.36 కోట్ల మేర ఆదాయం పెరిగింది. బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా జీహెచ్ఎంసీ నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేసింది. మరోవైపు క్యూర్ అర్బన్ రీజియన్‌లో రూ.2,558.8 కోట్ల ఆస్తి పన్ను వసూలైంది. జీహెచ్ఎంసీలో రూ.995.82 కోట్లు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.1000.36 కోట్లు, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.562.62 కోట్ల మేర వసూలైంది. మార్చి నెలలో మొత్తం రూ.453.98 కోట్ల మేర పన్ను వసూలు కాగా.. 31న ఒక్క రోజే రూ.162.94 కోట్ల ఆస్తిపన్ను బకాయిలు వసూలైనట్లు అధికారులు వెల్లడించారు.

# యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు


## ఎప్‌స్టీన్ వ్యవహారంలో సరిగా వ్యవహరించలేదన్న ఆరోపణ



**వాషింగ్టన్ :** యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలిపాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు.

# మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా

## భారత్ దాడులు చేస్తే బుద్ధి చెబుతామని హెచ్చరిక



**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం దాడి జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ తమపై బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే వారు తమపై దాడులకు ప్రణాళికలు రచిస్తూ..రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. మరోసారి తమతో ఘర్షణకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. తమపై జరిగే దాడులను వేగవంతమైన, ప్రణాళికాబద్ధమైన ప్రతిస్పందనతో తిప్పికొడతామన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పాక్‌ను హెచ్చరించారు. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అన ంతరం ఆపరేషన్ సిందూర్‌లను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# మేడారంలో తీవ్ర విషాదం

## రాతి కట్టడం కూలి బాలుడికి గాయాలు.. కాలు తీసేసిన వైద్యులు



**ములుగు, నీలగిరివార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం.. ఒక చిన్నారి జీవితంలో చీకటిని నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలి పడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. బాలుడు యువన్ ఆడుకుంటున్న సమయంలో సమీపంలోని ఒక రాతి కట్టడం ఒక్కసారిగా అతడిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని తల్లిదండ్రులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయం తీవ్రంగా ఉండటంతో ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. తమ కళ్ల ముందు ఆడుకోవాల్సిన బిడ్డ.. ఇలా కాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో వారి ఆవేదన చూసి స్థానికులు సైతం చలించిపోయారు.

# మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

## దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్



**మంచిర్యాల, నీలగిరివార్త :** జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తు?న్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# 'టెక్స్‌టైల్స్'లో తెలంగాణ అగ్రగామి

మొదటిపేజీ తరువాయి..

క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు.

# రైతు భరోసాకు నిధుల వేట!

- నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం
- రెండో విడత రైతుభరోసాకు ప్రభుత్వం సన్నాహాలు
- సుమారు రూ.2,650 కోట్లు అవసరమని నిర్ధారణ



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే.. ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.

# సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

- నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి
- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్ ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం 3 నుంచి 100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించినప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లి పోతుందనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కాబట్టి, ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు. తెలంగాణ ప్రజలపై భారం మోపుతూ, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వాన్ని నడపడం సరికాదని హితవుపలికారు. నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి..



మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం, పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే మార్పు రావాలనే పరిస్థితి వచ్చిందన్నారు. భాజపా, బీఆర్ఎస్ నాయకులకు తనపై ఉన్న అభిమానానికి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# మళ్లీ టీఆర్ఎస్సా!

మొదటిపేజీ తరువాయి..



స్తూపం వద్దకు వెళ్తామని పేర్కొన్నారు. తాను స్థాపించ బోయే పార్టీకి పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముం దుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్య క్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం ప్రకటించారు. అలాగే టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉందని కూడా అన్నారు. దీనిని బట్టి కవిత పార్టీ టీఆర్ఎస్ అన్న ఊహా గానాలు వస్తున్నాయి. ఇకపోతే తమకు ప్రధాన శత్రువు అధికార కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో కల్వకుంట్ల కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ పార్టీ ప్రొ. జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే నడుస్తుందన్నారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని పేర్కొన్నారు. గుంపు మేస్త్రీ గుంట నక్కలు దోస్తులంటూ సీఎం రేవంత్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కవిత పరోక్ష విమర్శలు చేశారు. సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం మహిళా రిజర్వేషన్‌గా చేస్తే.. ఆ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగుతానన్నారు. గజ్వేల్ మహిళా రిజర్వేషన్ వచ్చినా పోటీ చేసే అంశాన్ని ఆలోచిస్తానని తెలిపారు. సీఎం రేవంత్.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసి ఆ పార్టీని ఓడించారని.. అలాగే ప్రస్తుతం కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అంటున్నారని.. కానీ అసలు సిటీని చంపకుంటే చాలని కవిత చురకలంటించారు. మొత్తంగా కవిత రాజకీయ పార్టీ బహుశా టిఆర్ఎస్ అవుతుందని భావించాలి. అయితే ఈ పార్టీని పొందడం అంత సులువేనా అన్నది ముున్ముందు చూడాలి. ఈ నెల 26న పార్టీ పేరును, ఎజెండాను ప్రకటిస్తామని కవిత ఇప్పటికే తెలిపారు. ఒకవేళ టిఆర్ఎస్ పేరు దక్కితే బిఆర్ఎస్ ఉనికికి ప్రమాదం ఏర్పడినట్లే.

# మరో మూడు రోజులు పార్లమెంట్

మొదటిపేజీ తరువాయి..



పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసన సభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్రం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు.

# 'ఫీజు'లు కూడా ఇవ్వలేని కాంగ్రెస్


మొదటిపేజీ తరువాయి..



కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు.రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకుదూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా? అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..



కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్దాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేని అన్నారు.

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

మొదటిపేజీ తరువాయి..



ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసు కుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

# అమరావతికి ప్రత్యేక పిన్‌కోడ్

మొదటిపేజీ తరువాయి..

పూర్తయిన వెంటనే సర్కిల్ కార్యాలయ అనుమతితో కొత్త పిన్ కోడ్‌ను కేటాయించనున్నట్లు తెలిపింది. ఆధార్, పాస్‌పోర్ట్ సేవలతో పాటూ ప్రత్యేక పిన్ కోడ్ కోసం సూచనలను తాము పరిగణనలోకి తీసుకుంటామని పోస్టల్ శాఖ స్పష్టం చేసింది. అంతవరకు ప్రస్తుతం ఉన్న సబ్-ఆఫీసుల ద్వారా ఈ సేవలు కొనసాగుతాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు - 2026 నేపథ్యంలో రైతుల సంక్షేమం, పాలనా సౌలభ్యం కోసం సాగించిన ఈ పోరాటంలో ఇది కీలక అడుగు అని వెల్లడించారు.

# ఇప్పుడైనా వంద సీట్లు గ్యారంటీ!

మొదటిపేజీ తరువాయి..

తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు.

# కొత్త అస్త్రం జల ప్రవేశం!

మొదటిపేజీ తరువాయి..



పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబోరెటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03

శనివారం

04 - ఏప్రిల్ - 2026

# పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో కుస్తీ పోటీల నిర్వహణ.

**కోటగిరి/పోతంగల్, ఏప్రిల్ 3, నీగిరగి వార్త ప్రతినిధి.**



పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో ఘనంగా కుస్తీ పోటీలు శుక్రవారం కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. పోతంగల్ మండల కేంద్రంలో గ్రామంలో. గ్రామ సర్పంచ్ సిహెచ్ రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ దశరథ్, మాజీ సర్పంచ్ వోలే లింగప్ప, కల్లాలి, మల్లప్ప, వార్డ్ మెంబర్స్ చిన్న రామ గౌడ్, మరియు గ్రామ పెద్దలు. విలేజ్ కమిటీ అధ్యక్షులు భాలు ,గ్రామంలో అందరూ పాల్గొన్నారు. కల్లూరు గ్రామం కాకుండా వివిధ గ్రామాల నుండి భరంగ్, ఏడిగీ, కిష్టాపూర్, కోటగిరి పోతంగల్. కొడిచర్ల బీర్కూర్ మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున కూడా వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చారు. చివరిసారిగా చించండి సాయిలు వేయి రూపాయల కుస్తీ పోటీని గెలుచుకొని విజయం సాధించారు. ఈ కుస్తీ పోటీల్లో గ్రామస్తులందరూ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో హరీష్ రావుకు ఘన స్వాగతం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

కోడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో వెలసిన శ్రీ గురు లోకానందు సంత్ మహారాజ్ దేవస్థాన జాతర ఉత్సవాలకు వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత తన్నీరు హరీష్ రావుకు షాద్‌నగర్ పట్టణంలో పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. హైదరాబాద్ నుండి కన్వాయ్‌లో బయలుదేరిన హరీష్ రావుకు షాద్‌నగర్ బైపాస్ రోడ్డులోని పారడైస్ హోటల్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. షాద్ నగర్ చేరుకున్న ఆయనకు అంజయ్య యాదవ్ తమ పార్టీ నేతలతో కలిసి శాలువా కప్పి, పూలమాలలతో సాదరంగా ఆహ్వానించారు.



# కల్వరి టెంపుల్ గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత గాదె శివ..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

గుడ్ ఫ్రైడే సందర్భంగా మియాపూర్ కల్వరి టెంపుల్ లోయువ నాయకుడు శివ మాట్లాడుతూ యేసు క్రీస్తు మనుష్యుల పాప విమోచన కోసం తన ప్రాణాలను అర్పించిన మహత్తర దినంగా గుడ్ ఫ్రైడేను ప్రపంచ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారని ఆయన పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న అసూయ, స్వార్థం, ద్వేష భావాలను విడనాడి ప్రేమ, శాంతి, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అలవరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యేసు ప్రభువు సిలువపై చేసిన త్యాగం మనకు మార్గదర్శకమని, మన జీవన విధానంలో మంచి మార్పులకు ఇది ప్రేరణగా నిలవాలని ఆయన అభిలషించారు. ఈ గుడ్ ఫ్రైడే ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి,సంతోషం, ఆశీర్వాదాలు నింపాలనిఆకాంక్షించారు.





# సమస్య ను పరిష్కరించడం పట్ల స్థానికుల హర్షం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి, సాయి కాలనీ ప్రాంతాల్లో వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ సమస్యను జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, సంబంధిత సిబ్బందిని పంపించారు. పాడైన దీపాలను సరిచేసి, కొత్తవి ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన హరిశంకర్ యాదవ్ కు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# డబ్బు, వ్యాపారమయమైన రాజకీయాలను..

# చైతన్యంతోనే తిప్పుకొట్టగలం

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్

## ఎల్బీనగర్ లో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ.. నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 3):**

ఐక్యత, ద్వారానే బీసీలు రాజకీయంగా.. ఆర్థికంగా, వ్యాపారంగా ఎదుగగలరని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహావిష్కరణ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మధుయాష్కి దొడ్డి కొమరయ్య గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్కే గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ.. నిజాం అరాచక పాలన, దేశ్ ముఖ్ ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి తో బహుజనులు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు. డబ్బుమయమైన ప్రస్తుత రాజకీయాలను ఆర్థికంగా ఎదుర్కొనే ఎదుర్కొనే స్తోమత బీసీలకు లేదని.. కేవలం చైతన్యం ద్వారానే రాజ్యాధికారం సాధించగలమని సూచించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో ప్రాణాలు పోగొట్టుకొని అన్ని విధాలుగా నష్టపోయింది బీసీలేనని .. తెలంగాణ వచ్చాక కూడా అన్ని విధాలుగా నష్టపోయింది కూడా బీసీ లేనని పేర్కొన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గొర్లు బండ్లు ఇచ్చి వాళ్ళు మాత్రం వేల కోట్లు దోచుకున్నారన్నారు. చైతన్యం లేకనే బీసీలు ఎన్నికల్లో నిలబడితే గెలిపించుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుల సంఘాలలో కొందరు దోపిడీదారులు ఉంటారని వారిని గుర్తించి పక్కకు పెట్టినప్పుడే.. సంఘం, కులం బలపడుతుందని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హాయంలో నగరంలో కల్లు దుకాణాలను బంద్ చేస్తే తాను నిజాం కాలేజీలో సభ పెట్టి పోరాడానని పేర్కొన్నారు. కుల సంఘాల భవనాలను ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాపార ధోరణిని ఆ కుల సంఘాల ప్రతినిధులు చైతన్యంతో తిప్పుకొట్టాలని సూచించారు. కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ కురుమ, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు మల్లేష్ కురుమ, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, రాష్ట్ర నాయకులు రవికుమార్ కురుమ, కే వెంకటేశ్ కురుమ, గౌడ్ రాజకుమార్ ,రావుల ఐలయ్య , హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ , డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్, రేణు గౌడ్, శరత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా 'మొబిలిటీ మ్యాటర్స్' ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభం

**వనస్థలిపురం నీలగిరి వార్త (ఏప్రిల్3) :**

3వనస్థలిపురం డివిజన్ పరిధి రైతు బజార్ రోడ్డులో ఉన్న గణేష్ టెంపుల్ సమీపంలో 'మొబిలిటీ మ్యాటర్స్' పేరిట నూతన ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభమైంది. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సాయి కిరణ్ ఏర్పాటుచేసిన ఈ ఫిజియోథెరపీ క్లినిక్ ను చంద్రాస్ హోమియోపతి ఫిజియోథెరపీ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. పూర్ణ చంద్రశేఖర్, ప్రముఖ ఆస్టియోపత్, క్రానియోసక్రల్ థెరపిస్ట్ డాక్టర్ హారిస్ అబిద్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లోపించడం, గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చొని పనిచేయడం వల్ల నేడు యువత సైతం వెన్నెముక, కీళ్లు, కండరాల నొప్పుల బారిన పడుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం మందులు, శస్త్రచికిత్సల పైనే ఆధారపడకుండా.. కచ్చితమైన వ్యాయామాలు, ఫిజియోథెరపీ ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా దీర్ఘకాలిక నొప్పులకు శాశ్వత పరిష్కారం చూయించవచ్చని వివరించారు. కేవలం యంత్రాలకే పరిమితం కాకుండా, బయో మెకానిక్స్ మరియు బాడీ మూవ్‌మెంట్స్ ద్వారా సహజ పద్ధతుల్లో రోగులకు చికిత్స అందించేందుకు డాక్టర్ సాయి కిరణ్ ఈ 'మొబిలిటీ మ్యాటర్స్' క్లినిక్‌ను తీసుకురావడం అభినందనీయమన్నారు. వనస్థలిపురం లాంటి రద్దీ ప్రాంతంలో ఏర్పాటైన ఈ సదుపాయాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సైతం అందుబాటు ధరల్లోనే అత్యుత్తమ సేవలు అందిస్తూ ఈ క్లినిక్ మరింతగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ.. కేవలం యంత్రాలు, మందుల పైనే ఆధారపడకుండా పూర్తిగా సహజ పద్ధతుల ద్వారా రోగులకు నయం చేయడమే తమ క్లినిక్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఎలాంటి టాబ్లెట్లు వాడకుండా, బయో మెకానిక్స్, బాడీ మూవ్‌మెంట్స్ మరియు ప్రత్యేక వ్యాయామాల ద్వారా నొప్పులకు ఉపశమనం కలిగిస్తామని ఆయన వివరించారు. సయాటికా, పక్షవాతం, స్ట్రోక్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారికి ఇక్కడ ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు సాయి కిరణ్ తెలిపారు. అలాగే, చిన్నపిల్లల్లో కనిపించే బ్రెయిన్ సంబంధిత సమస్యలు, భయపడే లక్షణాలకు సైతం ప్రత్యేక ట్రీట్మెంట్ అందుబాటులో ఉందన్నారు. జిమ్ చేసేవారికి, క్రీడాకారులకు తరచుగా ఎదురయ్యే స్పోర్ట్స్ ఇంజ్యూరీస్‌తో పాటు, వృద్ధాప్యంలో కండరాలు బలహీనపడటం వల్ల వచ్చే సమస్యలకు ప్రత్యేక శిక్షణ ద్వారా కండరాలను బలోపేతం చేసి, వారు తమ దైనందిన పనులు సులభంగా చేసుకునేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ క్లినిక్‌లో అందించే సేవలు సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లోనే ఉంటాయని నిర్వాహకుడు డాక్టర్ సాయికిరణ్ స్పష్టం చేశారు. వయసు పైబడటం లేదా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి రాలేని వారి కోసం ఇంటి వద్దకే వచ్చి చికిత్స అందించే 'హోమ్ విజిట్' సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. క్లినిక్ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని, వైద్య సేవలు లేదా అపాయింట్‌మెంట్ కోసం 9010590586 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) మరియు తెలుగుదేశం పార్టీ కేడర్ సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, 17 వినతిపత్రాలను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి అందజేశారు. పెన్షన్లు,రెవెన్యూ కు మరియు పలు సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన సమస్యను వాటిని తక్షణమే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ లో మాట్లాడి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టూ మెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామ కృష్ణ , టిడిపి కొవ్వూరు మండల అధ్యక్షులు బేతిన నారాయణ దాయన రామకృష్ణ నామన పరమేష్ సిద్దా దుర్గాప్రసాద్ కూటమి నాయకులు పాల్గొన్నారు




## ఆర్డిటి అనాధ ఆశ్రమానికి రూ.25 వేలు ఆర్థిక సహాయం చేసిన వైసిపి నాయకులు జక్కయ్య

**మంత్రాలయం,ఏప్రిల్ 3 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలో గల బూదురు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు జక్కయ్య ఆర్డిటీ అనాథ ఆశ్రమానికి తన వంతుగా 25 వేలు.రూ ఆర్థిక సహాయం విరాళంగా అందించినట్లు ఆయన తెలిపారు. మంత్రాలయం మండలం బూదూరు గ్రామంలో ఆర్డిటి సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ కృష్ణయ్య సి.ఓ నరసింహులు లైబ్రరీ అసిస్టెంట్ వీరస్వామిలకు విరాళం అందజేసినట్టు జక్కయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలకు సహాయం చేస్తే భగవంతునికి సహాయం చేసినట్టేనని వారు అన్నారు.తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి నిరుపేదలకు వారికి తోచినంతగా సహాయ సహకారాలు అందించాలని బుదురూ జక్కయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి అధికారులు బూదురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జగన్మోహన్ రెడ్డి సీఎం కావడమే ప్రజల సంకల్పం తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావాలనేదే రాష్ట్ర ప్రజల ఆకాంక్షాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణ అన్నారు.ఇటీవల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ గా నియమితులైన గుడివాడ అమర్నాథ్ ని గాజువాక స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు గోపాలపురం నియోజకవర్గ పరిశీలికులు తోట రామకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ని గోపాలపురం నియోజకవర్గ పరిశీలికులగా నియమించిన సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. నాయకులు అమర్నాథ్,గురుమూర్తి రెడ్డితో రాష్ట్ర రాజకీయాలపై వైసిపి పార్టీ బలోపేతం పై తోట రామకృష్ణ చర్చించారు.ఈ కార్యక్రమంలో యండపల్లి లక్ష్మణ్, కోడి గంగారావు, చింతా వెంకటస్వామి పాల్గొన్నారు.





## యువత ముందుకు రావాలి మంత్రులు డిఎన్ఎల్ ప్రసాద్ కి అభినందనలు





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం లో అత్యధికంగా 1120కు పైగా సభ్యత్వాలు నమోదు చేసే జనసేన పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు డిఎన్ఎల్ ప్రసాద్ కు పౌరు సరఫరాల శాఖామంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. డిఎన్ఎల్ ప్రసాద్ కొవ్వూరు నియోజవర్గంలోని అత్యధిక జనసేన సభ్యత్వాలు నమోదు చేయించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సభ్యత్వాన్ని నమోదుకు కృషి చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు. గత సంవత్సరంలో జనసేన సీనియర్ నాయకులు చౌటుపల్లి శివ డిఎన్ఎల్ ప్రసాదు జనసేన కార్యకర్త అడప శ్రీనివాస్ యాక్సిడెంట్లో చనిపోతే వారికుటుంబానికి 5 లక్షల బీమా ను అందించడంలో చౌటుపల్లి శివ డిఎన్ఎల్ ప్రసాద్ ఎంతో కృషి చేశారు. పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వానికి ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటింటికి వెళ్లే సభ్యతాన్ని నమోదు చేస్తున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడలో నడుస్తూ పార్టీలో అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనసేన సభ్యత్వం ఉన్నవారికి ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయం ఉంటుందని పార్టీ సభ్యత్వం నమోదు ద్వారా పార్టీ భావజాలం ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే కాలంలో నాయకత్వాన్ని తయారు చేయించడమేజనసేన లక్ష్యం అని ఇప్పటివరకు 1120కు పైగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించానని మరిన్ని సభ్యత్వాలు చేయిస్తానని తెలియజేశారు. జనసేన సభ్యత్వం చేయించుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 10వ తారీకుతో సభ్యత నమోదు కార్యక్రమం ముగుస్తుందని ఎవరైనా చేయించుకుంటే తనను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## అన్నదేవరపేట లో గుడ్ ఫ్రైడే వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తి చేతులతో శుక్రవారం ఘనంగా జరిగాయి.ప్రేమతాత్వాన్ని ప్రపంచానికి చాటిన ఏసు చరిత్రను గుడ్ ఫ్రైడే సందర్భంగా స్మరించుకుంటూ అన్నదేవరపేటలో క్రీస్తు సోదరులుకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి యువగళం ఆధ్వర్యంలో శీతలపానియాలు అందించారు. ఆర్.సి.ఎం చర్చ్ ఫాదర్ ఎలిషియా అద్వర్యం లో శిలువ మోసే కార్యక్రమాన్ని చేపట్టారు. క్రీస్తు సోదరి సోదరిమణులు అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలను యువ గళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి తెలిపారు. అనంతరం ప్రధాన రహదారిపై క్రైస్తవ మతస్తులతో భారీ సిలువ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి గణేష్, ఐనలా గోపి, బొట్టా నరేంద్ర, బొట్టా శ్రీను తదితరులు క్రీస్తు భక్తులతో పాల్గొన్నారు.



## కుంట్లూరు జయప్రకాశ్ నగర్ కాలనీలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 2.**

కుంట్లూరు గ్రామంలోని జయప్రకాశ్ నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, కుంట్లూరు మాజీ సర్పంచ్ చామ రాంరెడ్డి, కళ్లెం ప్రభాకర్ రెడ్డి ఆలయ నిర్మాణ దాత సుర్వి సురేష్, సుర్వి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే గణపతి పూజ, పుణ్యాహవాచనం, హోమాలు వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్ణీత ముహూర్తానికి అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వరికుప్పల బాబురావు మాట్లాడుతూ.. "జయప్రకాశ్ నగర్ కాలనీలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం నేడు పూర్తికావడం చాలా సంతోషంగా ఉంది. కాలనీవాసులందరి సహకారంతో, దాత సురేష్ వర్మ గారి అండతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది. స్వామివారి ఆశీస్సులు కాలనీ ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాము" అని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో నాయకులు ఓరుగంటి కొండల్ గౌడ్, జోర్క శ్రీరాములు, జోర్క లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి సయ్యద్ భాష ,జాంగిర్ ఆలయ కమిటీ చైర్మన్ వరికుప్పల బాబురావు, కార్యదర్శి రాజేష్ రెడ్డి, ట్రెజరర్ కాసుల నరసింహ, గౌరవ అధ్యక్షుడు పొన్నాడ రామయ్య, గౌరవ సలహాదారుడు రూపని సత్యనారాయణ, కాలనీ అధ్యక్షులు సముద్రాల సుధాకర్, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు రవీంద్రభారతిలో మణి ప్రసాద్ అరంగేట్రం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**



దశాబ్దాల తర్వాత హైదరాబాద్లో ఒక పురుష విద్యార్థి అరంగేట్రం జరగడం విశేషం. మయూరి డాన్స్ అకాడమీ గురువు వైదేహి సుభాష్ శిష్యుడు మణి ప్రసాద్ అరంగేట్రం ఏప్రిల్ 4 శనివారం సాయంత్రం 5:30 గంటలకు ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్ర భారతి లో జరుగుతుంది.మణి ప్రసాద్ తొమ్మిది సంవత్సరాల వయసులో నాట్య సాధన ప్రారంభించి, గత 14 సంవత్సరాలుగా క్రమశిక్షణతో అభ్యసిస్తూ ఈ అరంగేట్రం అనే ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు. గురువు వైదేహి సుభాష్ మార్గదర్శకత్వంలో సంప్రదాయ మార్గం ప్రకారం పుష్పాంజలి నుండి తిల్లానా వరకు వివిధ నృత్యాంశాలు ప్రదర్శించనున్నారు.ప్రదర్శనలో ముఖ్య ఆకర్షణగా లతాంగి రాగంలో "కొంజుం చడంగై" వర్ణం ఉంటుంది. ఇందులో పరమేశ్వరుని మహిమ, హాలాహల విషాన్ని గ్రహించి లోకాలను రక్షించిన నీలకంఠుడి తత్త్వం, అలాగే పంచభూతాల వైభవం భావప్రధానంగా ఆవిష్కరించబడుతుంది.భారతీయ శాస్త్రీయ నాట్యకళల పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ అరుదైన కార్యక్రమానికి కళాభిమానులు విచ్చేసి ఆశీర్వదించవలసిందిగా నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

## గంగ్యాడా గ్రామపంచాయతీ గ్రామ సభ నిర్వహించి గ్రామ సమస్యలు తెలుసుకున్న

### గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేశం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**


గంగ్యాడా గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభను గ్రామ ప్రజలు ఎంతో విజయవంతం చేయడం చాలా సంతోషకరమని అన్నారు గ్రామంలో నూతనంగా సర్పంచిగా ఎన్నికైనప్పటినుండి ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వన్ అంటే ఉండి తీర్చడం జరిగిందని అన్నారు గ్రామంలో త్రాగునీటి సమస్యను కానీ వీధి దీపాలు కానీ అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ఎంపీ నిధులతో గ్రామంలో ఎంతో అభివృద్ధి పథంలో నడిచే విధంగా నిధులు తీసుకువచ్చి సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ వర్కును చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు అదేవిధంగా గ్రామంలో పర్మిషన్ రోడ్లు స్కూల్ కాంపౌండ్ వాళ్ళు రాకపోయినా భవనాలను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ హరీశ్వర్ రెడ్డి, అంతేకాధికారి డిఐఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, వార్డ్ మెంబర్లు, యాదయ్య,అనంతమ్మ, కల్పన,రాజు,శ్రీధర్, ప్రత్యూష, పద్మ, రేణుకవతి, గ్రామసభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.




## ఘనంగాఆంజనేయ స్వామికి 16 వ వార్షికోత్సవం


**కొవ్వు రు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ 16వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు స్వామికి పంచామృతలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు కాపవరం సొసైటీ చైర్మన్ సుంకర సత్తిబాబు ఆహ్వానం మేరకు ఆంజనేయస్వామి 16వ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేముప్పిడి వెంకటేశ్వరరావు టూ మెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ మద్దిపట్ల శివరామకృష్ణ దాయన రామకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వీర వెంకట్రావు జనసేన ఎంపీటీసీ ఏరు బండి సురేష్ పి. శ్రీనివాసరావు చౌటుపల్లి నరసింహారావు కూటమి నాయకులు పాల్గొన్నారు



# మతిస్థిమితం లేని యువతి అదృశ్యం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**



ఫరూఖ్ నగర్ మండల కేంద్రానికి చెందిన అల్లం గారి మమత (18) అనే యువతి శుక్రవారం ఉదయం నుండి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మమతకు మతిస్థిమితం సరిగా లేదని, ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బంధువులు, తెలిసిన చోట్ల వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. ఎవరైనా ఈ యువతిని చూసినా లేదా ఆమె ఆచూకీ తెలిసినా వెంటనే 9603627775 అనే నంబర్‌కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# పౌల్ట్రీ సంస్థలు మా సమస్యలను పరిష్కరించాలి: చికెన్ షాపుల అసోసియేషన్ డిమాండ్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

చికెన్ షాపుల నిర్వాహకుల సమస్యలను పరిష్కరించడంలో పౌల్ట్రీ సంస్థలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని చికెన్ షాపుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ నాయకుడు రాజు ధ్వజమెత్తారు. మల్కాజిగిరిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ డిమాండ్లు నెరవేర్చాలని పౌల్ట్రీ అధినేతలకు విజ్ఞప్తి చేశారు.?కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు ఇటీవల మీడియాలో చేసిన ప్రకటనలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.? కంపెనీలు కేవలం లైవ్ (సజీవ) కోళ్లను మాత్రమే సరఫరా చేస్తాయని, రవాణా సమయంలో ఒక్కో కోడికి సుమారు 100 గ్రాముల వరకు బరువు తగ్గుతుందని వివరించారు.? ఈ తరుగు వల్ల రిటైల్ వ్యాపారులు భారీగా నష్టపోతున్నారని, ఈ నష్టాన్ని పూడ్చాల్సిన బాధ్యత కంపెనీలదేనని స్పష్టం చేశారు.? తరుగు రూపంలో పోతున్న సొమ్మును తమకు తిరిగి చెల్లించాలని, న్యాయమైన తమ విజ్ఞప్తిని పౌల్ట్రీ కంపెనీలు వెంటనే అంగీకరించాలని డిమాండ్ చేశారు.



# అత్తాపూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.

## అన్నదానం నిర్వహించిన. పట్లోళ్ల అమరేందర్ రెడ్డి

## గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలం లోని అత్తాపూర్ గ్రామంలో హనుమాన్ మందిర్ లో గురువారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో నందాకిషోర్ గౌడ్,గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం పెద్ద ఎత్తున శోభయాత్ర హనుమాన్ మందిరం నుండి ప్రధాన రోడ్డుగుండా యువకులు ఎంతో ఉత్సాహంగా శోభయాత్ర ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకలలో పాల్గొన్నా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని పట్లోళ్ల అమరేందర్ రెడ్డి నిర్వహించారు.శోభయాత్రలో భక్తులు,యువకులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సవంగా శోభయాత్రని నిర్వహించారు.ఈ శోభయాత్రలు ఎలాంటి ఆవాంచ నీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి,ఉపసర్పంచ్ పూలెందర్,శేఖర్,నర్సిములు, అమృతమ్మ,శశికళ,అరుణ,అరుంధ, మల్లేశంగౌడ్,నాయకులు శ్రీరాములు, సాయిగౌడ్,జంగయ్య, గోపాల్,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు: సర్పంచ్ కొండల్ యాదవ్.







ఇందిరమ్మ ఇండ్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని నిర్మించుకోవాలి

గత ప్రభుత్వం పది సంవత్సరాలు చేరని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది

## గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ ఉపసర్పంచ్. పెంటాని రామచందర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమర్థవంతంగా పాలన కొనసాగడం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందడంతో ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తోందని ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావాలి కొండల్ యాదవ్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గ్రామ సభ సర్పంచ్ కావాలి కొండల్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామసభలో సర్పంచ్ ద్వారా స్వాగత్ ఉపన్యాసం పరిచయం కార్యక్రమం ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ కార్యదర్శి పథకాల అమలు గురించి ప్రజలకు చదివి వినిపించారు. గ్రామ సమస్యలు పరిష్కారానికై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసభ ప్రత్యేక అధికారి శ్రీప్రియ పాల్గొన్నారు. ఈ సభలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, పంచాయతీ ఉపసర్పంచ్...వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చించల్పేట్ గ్రామంలో గ్రామ సభను విజయవంతం చేసిన గ్రామ సర్పంచ్ గుడిసె అనసూయ అనంత రాములు

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు. పాండు రంగారెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**



నవాబుపేట్ మండల పరిధిలోని చించల్పేట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా గ్రామాలలో గ్రామసభ నిర్వహించడం జరిగిందని గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు అందులో భాగంగా గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడిగా గ్రామాభివృద్ధికి పారిశుద్ధానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు బాధ్యత వహిస్తారు వీరు గ్రామసభ పంచాయితీ సమావేశాలకు అధ్యక్షత వహించి గ్రామ రికార్డులను పర్యవేక్షిస్తూ నిధులను గ్రామాభివృద్ధికి సద్వినియోగం చేస్తా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం ఏర్పడిన నుండి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు వేయడం జరిగిందని గ్రామంలో నూతనంగా ట్రాక్టర్లు రిపేరు చేయించి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను 42 ఇవ్వగా అందులో పూర్తిగా నిర్మించడం జరిగిందని మరికొన్ని ఇండ్లు పనిచేస్తున్నారని త్వరలో పూర్తి చేస్తారని అన్నారు ఇప్పటికి ప్రభుత్వం నుండి 19 లక్షల రూపాయల దాకా నిధులు ఇందిరమ్మ ఇండ్లకు రావడం జరిగిందని పేర్కొన్నారు గ్రామంలో ప్రభుత్వం కొత్తగా 80 రేషన్ కార్డులను ఇచ్చిందని అన్నారు గ్రామంలో అక్కడక్కడ కొన్ని కొత్తగా స్తంభాలను కూడా వేయించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు గ్రామంలో ఎల్ఈడి దీపాలను కూడా పూర్తిగా చేయించామని కొత్తగా సీసీ కెమెరాలను కూడా బిగించడం జరిగిందని తాగునీటి బావులకు చిన్న పిల్లలు వెళ్లి సమస్యలకు గురికాకుండా జాలీలు బిగించడం జరిగిందని అన్నారు గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బేగరి బాలరాజు గ్రామపంచాయతీ సెక్రెటరీ జగదీష్ స్పెషల్ ఆఫీసర్ పాండు, వెటర్నరీ డాక్టర్ యాదయ్య అంగన్వాడి టీచర్ల. ఉనిస, రాములమ్మ, ఏఎన్ఎం డాక్టర్ అంజలి, వార్డు మెంబర్లు రఘుపతి రెడ్డి, చేల్క తుల్జమ్మ, తేజేశ్వరి వెంకటేశం రాజు అంజమ్మ పెంటమ్మ కే బాలరాజ్ కాముని లక్ష్మీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి అనంత్ రెడ్డి దాసు రాములు అనంతయ్య బి వెంకటయ్య కే వెంకటయ్య అద్నాన్ ఎండి మైనుద్దీన్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముబారక్ పూర్ గ్రామసభ నిర్వహించిన

## గ్రామ సర్పంచ్ జామ జయయ్య

## గ్రామ ఉపసర్పంచ్ వడ్ల పర్వతమ్మ రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

ముబారక్పూర్ గ్రామంలో 99 రోజుల ప్రణాళికను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించడంలో ముబారక్ పూర్ గ్రామంలో పరిశుభ్రతతో పాటు గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను తీర్చిదిద్దామని గ్రామంలో ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా వీధి దీపాల సమస్యలు లేకుండా ప్రతి సమస్యను వెంటనే తీర్చే గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండడంలో పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ అన్నారు అదేవిధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు కొత్త రేషన్ కార్డులు తదితర కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు గ్రామంలో ఇప్పటికీ చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య కృషితో అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు ముస్ముందు ఇంకెన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు కష్టపడి పని చేస్తామని గ్రామ సర్పంచ్ గ్రామ సభలో చెప్పడం జరిగింది ఈ గ్రామసభను విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు కార్యవర్గానికి అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ సెక్రెటరీ వేణు కుమార్, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్ కుమార్ హెచ్ఎం శ్రీరామ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# నా రేగుడ గ్రామంలో గ్రామసభ నిర్వహించిన

## గ్రామ సర్పంచ్ దీపిక దశరథ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ప్రణాళికను ప్రవేశ పెట్టడంతో గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ప్రతి గ్రామంలో అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనులకు గ్రామాలు పొందే విధంగా ఉంటాయని సర్పంచ్ తెలిపారు.మండల పరిధిలోని నారే గూడ గ్రామంలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో ఉన్న అభివృద్ధి సమస్యల గురించి చర్చించుకోవడం జరిగిందని గ్రామ సర్పంచ్ దీపికా దశరథ అన్నారు. నూతనంగా సర్పంచిగా ఎన్నికైనప్పటినుండి గ్రామంలో నిధులు తీసుకువచ్చి గ్రామానికి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు. మరుగుదొడ్లు స్కూల్ కాంపౌండ్ వాల్ డ్వాక్రా మహిళ భవనం అదేవిధంగా గ్రామంలోని వీధి దీపాలు తాగునీటి సమస్యలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా చర్యలు చేర్పడుతున్నామని అన్నారు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను అధికంగా సంఖ్యలో తీసుకువచ్చి పేదవారికి ఇవి వచ్చే విధంగా కష్టపడి పని చేస్తామని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందే విధంగా చర్యలు చేపడతానని గ్రామ సర్పంచ్ అన్నారు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని ప్రతి సమస్యకు సమాధానం ఇస్తూ తీరుస్తానని అన్నారు గ్రామంలో గ్రామ సభను విజయవంతం చేసిన మండల నాయకులకు వార్డు మెంబర్లకు గ్రామ నాయకులకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు



# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం..

**చలివేంద్రాన్ని ప్రారంభించిన మునగాల సి.ఐ. డి,రామకృష్ణారెడ్డి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 03**

మునగాల:వేసవి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామపం చాయతీ ముందుకొచ్చింది. గ్రామసర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామకేంద్రంలో చలివేంద్రాన్ని ఘనంగా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. మండుతున్న ఎండల్లో ప్రయాణికులు, కూలీలు, రైతులు, విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం గ్రామంలో ప్రశంసలు పొందుతోంది.
ఈ చలివేంద్రాన్ని మునగాల సి.ఐ రామకృష్ణారెడ్డి,ఎస్ఐ ప్రవీణ్ కుమార్,ఎంపీఓ నరేష్, ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు---వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు ఎక్కువగా నీరు తాగాలని, అవసరమైతే తలపై గుడ్డ లేదా టోపీ ధరించాలని తెలిపారు. చలివేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం చాలా అవసరమని, రేపాల గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, కార్యదర్శి బ్రహ్మారెడ్డి,పాలకవర్గం తీసుకున్న ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ.గ్రామ ప్రజల సంక్షేమం తన ముఖ్య ధ్యేయమని, వేసవి కాలంలో ఎండల వల్ల ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే గ్రామంలోని ఇతర ప్రదేశాల్లో కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలు కూడా ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.గ్రామస్థులు మాట్లాడుతూ.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని, ముఖ్యంగా పేదలు, కూలీలు, ప్రయాణికులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.సర్పంచ్ తీసుకున్న ఈమంచి నిర్ణయాన్ని అభినందిస్తూ, గ్రామాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని





కోరారు.ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు పొనుగోటి రంగా, వరికెల చంద్రయ్య, వార్డుసభ్యులు, అధికారులు, యువకులు, మహిళలు పాల్గొని చలివేంద్రం ద్వారా అందిస్తున్న చల్లని నీటిని ఆస్వాదించారు. గ్రామంలో సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

# రేపాల గ్రామంలో ఆరోగ్య జాగృతి. ఉపసర్పంచ్ తుమ్మ సతీష్..

**మునగాల:ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 03**

మునగాల:మండల పరిధిలోరేపాల గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ తుమ్మ సతీష్ సేవాభావంతో ముందుండి పాల్గొని గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లతో కలిసి ప్రతి ఇంటిని సందర్శిస్తూ కుటుంబ సభ్యుల ఆరోగ్యం, పరిశుభ్రత, తాగునీటి వినియోగం, వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వేసవి కాలంలో వ్యాపించే వైరల్ వ్యాధులు, జ్వరాలు, దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేశారు.ఈసందర్భంగా ఉపసర్పంచ్ తుమ్మ సతీష్ మాట్లాడుతూ.గ్రామంలో ఎవరూ అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం చాలా అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని మురికి కాలువలు,(డ్రైనేజీలు)శుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. దోమల పెరుగుదలను నివారించేందుకు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని గ్రామ ప్రజలకు సూచించారు.అలాగే ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా అనేక వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని, అవసరమైతే గ్రామపంచాయతీ ద్వారా శుభ్రత కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా ఈకార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఆరోగ్య శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామస్థులు మాట్లాడుతూ.ఇంటింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడం,శుభ్రతపై అవగాహన కల్పించడం మంచి కార్యక్రమమని, ఉపసర్పంచ్ తుమ్మ సతీష్ తీసుకుంటున్న చర్యలు గ్రామానికి మేలు చేస్తున్నాయని అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారులు,ఆశావర్కర్లు, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందించారు.



# కమ్యూనిస్టులు అంటేనే మోడీ, అమిత్ షా కు భయం

**ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటికి సిపిఐ**

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి**

**ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అన్నింటిని అమలు చేయాలి .....**

**సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం...**

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 3 :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని,బీజేపీ ప్రభుత్వంతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ఆరోపించారు. శుక్రవారం చండూరులోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మునుగోడు నియోజకవర్గ స్థాయి జిల్లా కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ మతోన్మాదం పేరుతో దేశ ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్న బిజెపితో దేశానికి ప్రమాదం పొంచి ఉందని అన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాలకు కమ్యూనిస్టులు అంటే ఎందుకంత భయం అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్లో అమిత్ షా సిపిఐ పైన,కమ్యూనిస్టుల పైన చేసిన ఆరోపణలు సరికావన్నారు. దేశంలో కమ్యూనిస్టులు లేకపోతే గలమెత్తి ప్రశ్నించే శక్తులు కనుమరుగవుతాయని అన్నారు . దేశంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందున కమ్యూనిజన్ని, పోరాటం చేసే వాళ్లను విమర్శిస్తున్నారని అన్నారు. తెలంగాణలోని ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అయన తెలిపారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అలాంటి పార్టీకి ప్రజలే వెన్నుదన్నుగా నిలవాలని, వందేళ్ల ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ కి విరివిగా




ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఇంటింటికి సిపిఐ సామూహిక నిధి, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సి పి ఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టిన ఎస్ ఎల్ బి సి, డిండి ఎత్తిపోతల పథకంను తక్షణమే పూర్తి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి, గురిజా రామచంద్రం, బొల్గూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, గిరి రామ, మండల పార్టీ కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్, చాపల శ్రీను, సుదనబో యిన రమేష్, బుర్ర శేఖర్, రమేష్, తిప్పర్తి రాములు,, చలపతి, లాలు, బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు
?

# పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 03**

మునగాల:మండలంలోని పెనుయేలు సంఘాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ డా జె సుదర్శనం ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజాము నుండి ఘనంగా నిర్వహించారు. మునగాలలో ఆర్చి బిషప్ డా జె సుదర్శనం, బరాఖత్ గూడెం,గ్రామంలోబిషప్ జె జె. సామ్యూల్ సన్, మాధవరం, రేపాల, సీతానగరం గ్రామాలలో పాస్టర్ ఎం.రాజేష్, తిమ్మారెడ్డిగూడెంలో పాస్టర్ జె. సమూయేలు, తాడ్వాయి ఎం. లూకా ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే గీతాలు, యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను సంఘంలోని సంఘపెద్దలు చదివి వినిపించారు. అనంతరం ఆయా సంఘాలలో ఆ సంఘకాపరుల ద్వారా గుడ్ ఫ్రైడే సందేశం అందించారు. ప్రపంచ శాంతి కోసం క్రైస్తవులంతా కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయాసంఘాల సంఘపెద్దలు కె. రాజు, కరుణ, మాధవి, సువార్తమ్మ, అబ్రహాం, విజయమ్మ, మరియమ్మ, యిర్మియా, విక్టోరియమ్మ, జెకర్య, తబిత,విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బరాఖత్ గూడెం లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ఇరవై మూడేళ్ల తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 03**

మునగాల:గత స్మృతులతో ఉత్సహంగా గడిపిన విద్యార్థులు..మునగాల మండలం బరాఖత్ గూడెం హైస్కూల్ లో శుక్రవారం 2003-04 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గత 23 ఏళ్ల క్రితం పాఠశాల లో తాము చదువుకున్న కాలం నాటి విషయాలను గుర్తు చేసుకొని ఆనందోత్సవాల తో గడిపారు. నాడు తమ కు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గోళ్ళ మూడి అప్పారావు,విజయలక్ష్మి, చుండూరు ప్రసాదరావు, గంగయ్య, హమీద్,కెవి, వీరారెడ్డి,రాధ రాణి, పద్మా వతి, కవిత, నాగిరెడ్డి, లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తమ బ్యాచ్ లో ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈకార్యక్రమంలోనిర్వాహకులు మొలుగురు సైదులు, ధారా పుల్లా రావు, గోదాటి రాజేష్, ఉపేందర్, లింగ రాజు, మోదే శ్రీనివాస్ రావు, బాల సైదా,సునీత, అప్సర్, ఈశ్వరమ్మ, సలీమా, సైదులు, బొడ్డు కృష్ణా, మధు,నాగమణి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ క్లబ్, బార్ అసోసియేషన్ నేతలకు ఘన సన్మానం.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 03**

మునగాల:కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో మిత్రమండలి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. పబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కత్రం సీతారాంరెడ్డి, పోటు రంగారావు, అలాగే కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి,రావిుశెట్టి రామకృష్ణలను మిత్రమండలి సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు మాట్లాడుతూ,పబ్లిక్ క్లబ్ సామాజిక సేవాకార్యక్రమాల్లో ముందుండాలని, బార్ అసోసియేషన్ ఎన్నికైన నూతన పాలక వర్గం న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పైడిమర్రి సత్యబాబు, కౌన్సిలర్ యలగందల నర్సయ్య, పులగండ్ల శ్రీనివాసరావు,తీగల కరుణాకర్,కందిబండ సత్యం,పందిరి సత్యనారాయణ, భాగం వెంకటనారాయణ,మందడి రంగారెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు,నెల్లూరి వెంకటేశ్వరరావు, ఓరుగంటి రవి, మిక్కిలినేని రామారావు,ముత్తినేని సైదయ్య,తాళ్లూరి నరసింహారావు,వీరారెడ్డి లింగారెడ్డి, పాశంనాగిరెడ్డి,సూరగాని యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టు

### సాయిగాయత్రి విద్యాలయ చైర్మన్‌డ ప్రిన్సిపల్, అర్వపల్లి ఉషారాణి, శంకర్

### ఘనంగా సాయి గాయత్రి విద్యాలయ 6వ వార్షికోత్సవ వేడుకలు

### అలరించిన పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 03**

మునగాల:లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టుగా నిలుస్తుందని కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, సాయి గాయత్రి విద్యాలయ చైర్మన్ అర్వపల్లి శంకర్ అన్నారు, గురువారం రాత్రి మండల కేంద్రంలో సాయి గాయత్రి విద్యాలయ నందు నిర్వహించిన 6వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు తరగతి గదిలో ఉపాధ్యాయులు, ఇంటివద్ద తల్లిదండ్రులు కృషి చేయాలని తద్వారా విద్యార్థుల మానసిక స్థితిగతుల్లో మంచి పురోగతి ఉంటుందన్నారు, ప్రస్తుత సమాజంలో ఏఐ టెక్నాలజీ విస్తృతంగా ప్రాచుర్యంలో ఉందని పాఠశాల దశ నుండే విద్యార్థులు సాంకేతికత కలిగిన ఏఐ టెక్నాలజీనిఅందిపుచ్చుకునేందుకు కష్టపడాలన్నారు, విద్యార్థి విద్యార్థులు స్మార్ట్ ఫోన్లో వాడకాన్ని మంచి పనుల కంటే చెడు పనులకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారని కావున తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్లో వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాటిని వీలైనంతవరకు నివారించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు ఒక మారుమూల మునగాల మండల కేంద్రంలో గత6 సంవత్సరాల క్రితం ప్రశాంతమైన ప్రకృతి వాతావరణంలో కార్పొరేట్ స్థాయిలో సాయి గాయత్రి విద్యాలయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థాపించ మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలను తీర్చిదిద్ది మండలంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చక్కటి ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామన్నారు,ఈ సందర్భంగా సాయి గాయత్రి విద్యాలయ చైర్మన్ అర్వపల్లి ఉషారాణి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మునగాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఓరిగంటి రవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు



ప్రారంభించగా, అతిథుల ఉపన్యాసం అనంతరం పాఠశాలలో విద్యనిభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ పాటలకు చేసిన డ్యాన్సులు వివిధ నృత్య శాస్త్రీయ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో సాయి గాయత్రీ విద్యాలయ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రేపాల పీహెచ్సీలో గర్భిణీ స్త్రీ కి పురుడు పోసిన డాక్టర్ వినయ్ కుమార్

### తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఏప్రిల్ 03**

మునగాల:మండలపరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భిణి స్త్రీకి పురుడుబోసిన డాక్టర్ వినయ్ కుమార్. శుక్రవారం మండలపరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన వెంపటి వీరబాబు, కూతురు లక్ష్మీ భవానీ కి సడన్గా పెయిన్స్ రాగా గ్రామ ఏఎన్ఎం నర్సమ్మను సంప్రదించగా వెంటనే వారు డాక్టర్కు విషయాన్ని వివరించగా హాస్పటల్ సిబ్బందికి చెప్పి డెలివరీ ఏర్పాటు చేసి డాక్టర్ వినయ్ నార్మల్ డెలివరీ చేసినారు తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారు. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. మండల గర్భిణీ స్త్రీలు పిహెచ్సిలోనే డెలివరీ చేయించుకోవాలని సూచించారు ఇది తెలియక కొంతమంది పెద్ద ఆసుపత్రులకు వెళ్లి ఏవో మాయ మాటలు చెప్పగానే పెద్ద ఆపరేషన్ కు వేలకు వేలు డబ్బులు ఖర్చు పెట్టి ఆపరేషన్ చేయించుకుంటున్నారు.ఇది గమనించి అందరూ ప్రభుత్వ దావాఖానా ల లోనే డెలివరీ చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తాడువాయి పల్లె దావకాన డాక్టర్ వైష్ణవి. నర్సింగ్ ఆఫీసర్ సునీత. ఏఎన్ఎంలు నాగమణి. పద్మ. నరసమ్మ .ఆశ భాగ్యలక్ష్మి పి ఎస్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుడ్ ఫ్రైడే సందర్భంగా బస్వాపూర్ చర్చి ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని బస్వాపూర్ గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రార్థన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,సమస్త మానవాళి పాప పరిహారం కోసం జీసస్ చేసిన మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే...తోటి మనిషి పట్ల ప్రేమ,ఆకాశమంతటి సహనం,అవధులు లేని త్యాగం...ఇదే యేసు జీవితంమానవాళికి ఇచ్చిన సందేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు తాటి ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ జూలూరి సుధాకర్, పంపరి శ్రీనివాస్, సాయిబాబా, గంగుల్ రెడ్డి, నర్సిల్ల మహేష్, బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్, ఆకాష్ ఉన్నారు.





# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి కి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ మొదటి బహిరంగ లేఖ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎమ్మెల్యే గత కొంతకాలంగా కామారెడ్డి లో జరుగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు అన్యక్రాంతానికి సంబంధించిన విషయంలో పత్రికాముఖంగా, మరియు ప్రజాముకంగా అనేక వాదోపవాదాలు మీకు మరియు నాకు మధ్య జరిగిన విషయం విధితమే. చివరిగా 23 ఫిబ్రవరి 2026 నాడు తమరు నన్ను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలో జరిగిన అవకతవకలపై ఆధారాలతో వస్తే, నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా సమర్పిస్తానని చెప్పి , నా వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించకుండానే మీరు మొత్తం కళాశాల భూములకు సంబంధించిన ఆర్ టి ఐ దరఖాస్తునుకలెక్టర్ కార్యాలయంలో సమర్పించి వెళ్ళినారు. అట్టి సమాచారాన్ని నేను కూడా పరిశీలించడం జరిగింది. ?నా పరిశీలనలో అరోరా ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన విస్తుపోయే నిజాలు బయటపడటం జరిగింది. కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కళాశాల భూముల విషయంలో వెలుగులోకి వస్తున్న అంశాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ఈ వ్యవహారంపై మీరు తప్పనిసరిగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు.మీరు కమిటీ సభ్యుడిగా ఉండటం, మీ తండ్రి కేపీ రాజా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం, ఆనాడు భూదస్త్రాలు మీ వద్దనే ఉండటం ఇవి మీ బాధ్యతను మరింత పెంచుతున్నాయి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరిట సేకరించిన భూములను వివిధ సంస్థలకు కేటాయించింది మీ కమిటీయే కదా మీరు కేటాయించిన భూములకు సంబంధించి తిరిగి ఆర్టిఐ అప్లికేషన్ ద్వారా సమాచారాన్ని కోరడం హాస్యాస్పదంగా ఉంది.ప్రధాన ఆరోపణలుడిగ్రీ కళాశాలకు సంబంధించిన సుమారు 26 ఎకరాల భూమి విషయంలో లీజు, తనఖా వివరాలు పరస్పరం భిన్నంగా ఉండటం.కామారెడ్డి కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు కర్షక్ విద్యా పరిషత్ ,(అరోరా) ఇంజనీరింగ్ కాలేజ్ కు ఇచ్చిన లీజ్ డీడ్‌లో ఉన్న సర్వే నంబర్లు (194, 193/2, 196, 197, 185) విస్తీర్ణం 26 ఎకరాలు. మరియు యూకో బ్యాంక్‌లో అరోరా ఇంజనీరింగ్ కాలేజీ వారు తనఖా పెట్టిన సర్వే నంబర్లు (201/3, 182/1, 201/5, 203/2, 179) విస్తీర్ణం 26 ఎకరాల 15 గుంటలు ,పూర్తిగా వేరుగా ఉండటం.2015, డి సి ఓ విచారణ నివేదికలో ఉన్న అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ,సర్వే నంబర్లు (195, 192, 184, 190/3, 196) విస్తీర్ణం 26 ఎకరాల 6 గుంటలు కూడా పై వివరాలతో సరిపోకపోవడం.మూడు విభాగాల్లో మూడు రకాల భూమి వివరాలు ఉండటం డిగ్రీ కళాశాల ఆస్తులు, భూములు అన్యక్రాంతం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తోంది.ఈ మూడు నివేదికలు వేరువేరుగా చూస్తే కళాశాల భూములు 78 ఎకరాల 21 గుంటలు భూమి అరోరా ఇంజనీరింగ్ కాలేజీల పేరు మీద వివాదాస్పదంగా మారింది. ఈ భూముల లీజు మరియు తనఖా ప్రక్రియకు సంబంధించి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించలేదని డి సి ఓ సర్వే నివేదిక ద్వారా తెలుస్తుంది.ఎమ్మెల్యే కి మా డిమాండ్లుఅరోరా ఇంజనీరింగ్ కాలేజీకి కేటాయించిన భూముల అసలు సర్వే నంబర్లు, విస్తీర్ణంపై పూర్తి వివరాలు వెల్లడించాలి.లీజు ఒప్పందం మరియు బ్యాంక్ తనఖా పత్రాలను ప్రజలకు బహిర్గతం చేయాలి.2015, డి సి ఓ విచారణపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి.ఇందులో 100% అవినీతి జరిగిందని ప్రజలు భావిస్తున్నారు,ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నాలు జరిగినట్టుగా అనుమానాలు బలపడుతున్నాయి.




ఇందులో అవినీతి జరిగినట్టే ప్రజల్లో అభిప్రాయం ఏర్పడుతోంది.ఎమ్మెల్యే ఈ వ్యవహారంపై మీరు మౌనం పాటిస్తే, అది మీపై ఉన్న అనుమానాలను మరింత బలపరుస్తుంది. మీరు వెంటనే స్పందించి నిజాలు వెల్లడించాలి. లేకపోతే ప్రజల ముందు మీ పాత్రపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి.ఎమ్మెల్యే కి ఐరేని సందీప్ కుమార్ బహిరంగ లేఖను మెయిల్ ద్వారా మరియు వాట్సాప్ ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా లేఖను పంపించడం జరిగింది.

# ఇల్చిపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్రలో పాల్గొన్న టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇల్చిపూర్ హనుమాన్ దేవాలయంలో నుంచి నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన, భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రాంత ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థించారు భక్తులతో కలసి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆయన హాజరు కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చి, భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది.సన్మానంతో గౌరవించిన ఇల్చిపూర్ గ్రామ సభ్యులు,పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పురోహితులు మరియు ఇల్చిపూర్ గ్రామ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఆశీస్సులు అందించారు.





# విప్లవ స్వప్నం ప్రశాంత్ బోస్ కన్నుమూత..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్**



: మావోయిస్టు పార్టీ అగ్ర నేత ప్రశాంత్ బోస్ 80 ఏళ్ల వయసులో తీవ్ర అనారోగ్య సమస్యలతో శుక్రవారం ఉదయం జార్ఖండ్ లోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు కన్నుమూసారు. 2021 సంవత్సరంలో జంషెడ్ పూర్ సమీపంలో ఓ టోల్ గేట్ వద్ద ప్రశాంత్ బోస్ అయిన భార్య షీలా మారండీ ఇద్దరిని జార్ఖండ్ పోలీసులు అరెస్ట్ చేసే నాటికి బోస్ పై కోటి రూపాయల రివార్డ్ ఉంది. పట్టుబడిన నాటి నుంచి జార్ఖండ్ లోని బిర్సా ముండా సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తు తీవ్ర అనారోగ్య సమస్యలతో శుక్రవారం ఉదయం ఆసుపత్రిలో కన్నుమూసారు. ప్రశాంత్ బోస్ అలియాస్ కిషన్ దా, మనీష్, నిర్భయ్, మహేష్ వంటి పేర్లతో మావోయిస్టు పార్టీలో అత్యున్నత రెండవ స్థాయి నాయకుడిగా బోస్ ఉన్నారు. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలో భూస్వామ్య వర్గాలను వారి సైన్యాలను లక్ష్యం చేసుకొని పీడిత ప్రజల పేరిట ఎంసిసి నిరంతరం చేసిన హత్యలు, దాడులు మొదలు ఎంపీ సునీల్ మహతో, మైనింగ్ అధిపతి ధనై కిస్కు సహా వందలాది మందిని హత్య చేసిన నేరాలు బోస్ పై ఉన్నాయి. నాగా తిరుగుబాటు బృందం నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ ఇసాక్ మొయివా ను సంప్రదించడంలో బోస్ కీలక పాత్ర పోషించారని అధునాతన ఆయుధాలు మందుగుండు కోసం చైనాతో ఈ బృందం ఒప్పందం కుదుర్చుకున్నట్లు జార్ఖండ్ పోలీసులు గతంలో పేర్కొన్నారు. అదే సమయంలో అనారోగ్య కారణాలతో బోస్ మావోయిస్టు పార్టీకి భారంగా మారడంతో బోస్ స్వయంగా లొంగిపోవాలని ఒక నాటకంగా ప్రణాళిక చేసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దేశంలోని మావోయిస్టు ఉద్యమానికి విజ్ఞాన సర్వస్వం వంటి శక్తి బోస్ అంటు అతని నుండి రాబట్టిన సమాచారం ఒక సముద్రం లాంటిదని దాన్ని విశ్లేషించడానికి నెలల సమయం పడుతుందని పోలీస్ రికార్డులు ఉన్నాయి. భారత దేశంలో అత్యంత వృద్ధ మావోయిస్టు నాయకుడైన ప్రశాంత్ బోస్ నక్సల్ బరి నుంచి వచ్చిన మొదటి తరం నాయకుడు అయితే బోస్ బార్య షీలా మారండీ మావోయిస్ట్ పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ కేంద్ర కమిటీకి ఎంపికైన ఇద్దరు మహిళలలో ఒక్కరుగా ఉన్నారు. దేశ అంతర్గత భద్రతకు పెనుప్రమాదం మావోయిజం అంటు మావోయిస్టు పార్టీ నిర్మూలన లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ప్రారంభించిన కగార్ మావోయిస్టు పార్టీకి ఓ శాపంగా మరి ఆరు దశాబ్దాల ఉద్యమాన్ని అంపశయ్య మీద పెట్టింది.

# అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బత్తుల నారాయణ, బండారి సురేందర్ రెడ్డి ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో భాగంగా గురువారం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా బత్తుల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, సంయుక్త కార్యదర్శిగా భార్గవ్ చంద్ర భూపాల్, కోశాధికారిగా విఠల్ రావు, లైబ్రరీ సెక్రటరీగా దేవేందర్ గౌడ్, క్రీడల కార్యదర్శిగా యాదగిరి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులకు పోటీ ఉండటంతో ఆరుగురు పోటీలో నిలువగా వీరికి ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఎన్నికల్లో గంగరాజు, సంజీత్, షేక్ ఇర్ఫాన్ హుస్సేన్ గెలుపొందారు. ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుందని బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సూచనల మేరకు ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి ఈ కార్యవర్గం 2027 ఏప్రిల్ వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారి వైద్య అమృత రావు తెలిపారు.





# తెలంగాణ ఉద్యమ జ్వాల దొడ్డి కొమరయ్య: పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా భారతీయ జనతా నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ఉద్యమకారుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది..ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన 'తెలంగాణ సాయుధ పోరాటం' మిగతా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనది. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఈ స్ఫూర్తే నియంత పోకడలను నిలువరించడానికి అవసరమైన భావజాలాన్ని అందించింది. అన్యాయం శృతి మించితే ఆయుధాలను ఎత్తించి, ధిక్కార స్వరాలై నిలదీసేలా చేసింది. నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంతో ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలనుకున్న మిలిటరీ పాలనకు ఎదురొడ్డి 4000 మంది కార్యకర్తలు అమరులైనారని అన్నారు,ఆ కోవలో అమరుడై, తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చినవారే దొడ్డి కొమురయ్య అని అన్నారు,భూ సమస్యలపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగే విధంగా చేసింది. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది. బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అన్న బడుగు వారి చేత ఆయుధాలు పట్టించిం, అప్పటి నల్లగొండ జిల్లా జనగామ తాలూకాలోని విస్నూరు గ్రామంలో రాక్షతత్వానికి నిలువెత్తు నిదర్శనం అయినా విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి, అతని కొడుకు బాబుదొర వీరి ఆగడాలు అంతాఇంతా కాదనీ,60 గ్రామాలకు అధిపతి ఈ నరరూప రాక్షసుడు నిజాంకు తొత్తులుగా ఉన్న దొరలు, పటేళ్లు, పట్వారీలు గ్రామాల్లో ప్రజలపై చేయని అఘాయిత్యం లేదనీ ,విస్నూరు దగ్గరలో ఉన్న కడవెండి గ్రామాల రామచంద్రారెడ్డి తల్లి జానమ్మ జాగీర్దార్ కడవెండి ఊరులో దొరసాని చేసిన ఆగడాలు తక్కువ ఏమి కాదనీ ,



చరిత్ర చెపుతుందని ,20 ఎకరాలు కూడా లేని జానమ్మ దొరసాని అనతికాలంలో ఊరును అంత తన గుప్పిట్లో పెట్టుకొని,జానమ్మ దొరసాని ప్రజల చేత దొర అని పిలిపించుకునేది. ఈ అణచివేత నుండి 1944 ఆంధ్ర మహాసభ ఏర్పాటు, తెలంగాణ ప్రాంతం అంతా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో సంఘాన్ని ఏర్పరుచుకొని ,సంఘం అండతో గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమబాట పట్టారనీ, పన్నులు కట్టేది లేదని తిరుగుబాటు చేశారనీ,ఇది చూసిన దొరలు ఉద్యమాన్ని అణచడం కోసం అనేక ప్రయత్నాలు చేసే వారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు మండల నాయకులు పుట్టా సత్యనారాయణ,సయ్యద్ మోహినుద్దీన్, కళ్యాణం నాగేశ్వరరావు, బానోతు శ్రీనివాసరావు, మూడు రమేష్ తదితరులు పాలుగోన్నారు..

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పలు చర్చిలలో తెల్లవారు జామున నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తుకు సంబంధించిన బోధనలు చేశారు. మండల కేంద్రంలో శిలువ యాత్ర ను నిర్వహించారు. క్రీస్తు ను స్మరించుకుంటూ భక్తి పాటలతో మండల కేంద్రంలోని పలు వీధులలో ప్రదర్శన నిర్వహించారు. శిలువ ను మోసేందుకు భక్తులు పోటీ పడ్డారు. మండలం లోని చెరువుమాచారం లో బహిరంగ శిలువ మార్గం ను నిర్వహించారు. మండలం లో గుడ్ ఫ్రెష్ ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు చర్చి పాదర్స్, పాస్టర్స్, తదితరులు పాల్గొన్నారు...



# పేద వర్గాలకు న్యాయం చేయండి.

**రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ కు లబ్ధిదారుల జాబితా అందజేసిన.**

**కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ పరిధిలో ఉన్న పేద వర్గాలను గుర్తించకుండా కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని సొంత ఇంటిలో ఉంటున్నట్లుగా, మున్సిపల్ పారిశుధ్య కార్మికులుగా అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కూలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా, శిథిలావస్తులు కులుటకు సిద్ధంగా ఉన్న గోల పెంక ఇండ్లను పక్కాభవనాలుగా తప్పుడు సర్వే చేసి వ్రాసుకున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన సిబ్బంది అనాలోచిత విధానాలు ఉన్నతాధికారుల తప్పుడు సర్వే కారణంగా డివిజన్లో అర్హులైన అనేకమంది పేదవర్గాలు నష్టపోయారు.

వీరందరి వివరాలు సేకరించి మరల వారు చేస్తున్నటువంటి కూలి పనులు,కూలుటకు సిద్ధంగా ఉన్న ఇండ్లు, కిరాయి ఉంటున్న వారి వివరాలు సేకరించి మళ్లీ సర్వే చేయించి ఇండ్లు మంజూరి చేయించినప్పటికీ అధికారులు ఇంకా ఇండ్ల పనులు ప్రారంభించడం లేదని బుధవారం ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి వినతిపత్రం సమర్పించారు.అత్యంత వెనుకబాటులో ఉన్న 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ దళితవాడకు సంబంధించి పేద వర్గాలు ఉన్నటువంటి ప్రాంతంలో తప్పుడు సర్వే చేయడం వల్ల అనేక మంది నష్టపోతున్న కారణంగా నిజమైన సర్వేజయించి అధికారులకు వివరాలు సమర్పించినప్పటికీ నిజమైన లబ్ధిదారులకు ఇంకా ఇండ్ల మంజూరి ఇచ్చిన పనులు ప్రారంభించకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఈ విషయమై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా పట్టించుకోవడంలేదని



కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాష్ట్రమంత్రికి వివరాలతో కూడిన విజ్ఞాపన పత్రం సమర్పించారు. స్పందించిన మంత్రి కలెక్టర్ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ నిజమైన లబ్ధిదారులకు నష్టం జరిగితే వెంటనే పరిశీలించి వారి ఇండ్లు ప్రారంభిస్తామని ఇండ్లు లేని పేదవారందరికీ సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రజా పాలన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. లబ్ధిదారులందరికీ వెంటనే ఇండ్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అర్హత ఉండి లబ్ధి పొందని బాధితులు పాల్గొన్నారు.

# ప్రముఖ కూరగాయల కమిషన్ వ్యాపారస్తుడు బేతి అశోక్ బాబు.

**వరంగల్ రామ్ కి విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ నగరంలోని వీల్లా ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ప్రముఖ కూరగాయల కమిషన్ వ్యాపారస్తుడు భేతి అశోక్ బాబు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కూరగాయల వర్తక సంఘం తరపున బేతి అశోక్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరంగల్ రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు గా విష్ణుకాబ్రా ఉపాధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు జాయింట్ సెక్రెటరీ బలబద్ర రాము కోశాధికారి హనుమంతరావు ప్రమాణ స్వీకార కార్యక్రమం 02 ఏప్రిల్ 2026 (గురువారం) ఉదయం 9 గంటలకు విల్లా ప్రాంగణంలోని దేవాలయంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు



తమ బాధ్యతలను స్వీకరించారు. ప్రధాన కార్యదర్శి బేతి అశోక్ బాబు మాట్లాడుతూ, విల్లా వాసుల సమస్యల పరిష్కారం, సాధారణ వసతుల మెరుగుదల, పారదర్శక వ్యవస్థ, మరియు సౌహార్ద వాతావరణం కోసం కృషి చేస్తామని వెల్లడించారు.రాంకీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ రాజ్యాంగం, నిబంధనలు, విధివిధానాలను నిష్ఠగా పాటిస్తాము సంఘ అభివృద్ధి, శ్రేయస్సు, సాఫల్యం కోసం పారదర్శకతతో, నిజాయితీతో పనిచేస్తాము సభ్యుల హక్కులు, అభిరుచులను గౌరవిస్తూ, అందరి అభిప్రాయాలను సమానంగా పరిగణిస్తాము.

ఎవరి మీదా పక్షపాతం, అన్యాయం లేకుండా సేవ చేయడానికి కట్టుబడి ఉంటాము సంఘ ఆస్తి, నిధులు, రికార్డులను జాగ్రత్తగా, బాధ్యతతో నిర్వహిస్తాము
సంఘ ఏకతా--సమన్వయాన్ని కాపాడుతూ, శాంతి--శ్రేయస్సును పెంపొందిస్తాము

మా పదవిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించము

మకు అప్పగించిన బాధ్యతలను శ్రద్ధగా, సమర్థవంతంగా నిర్వర్తిస్తాము

ఈ కార్యక్రమానికి సంపత్ రావు,పెంచలయ్య ,అజయ్ రఘువీర్ ,పూర్ణ చందర్ ,సదానందం ,శ్రీనివాస్ ,సోమ వేణు ,బేతిరాజు విల్లా వాసులు, పెద్దలు పాల్గొని కమిటీ సభ్యులను ఆశీర్వదించారు. ఎన్నికైన కార్యవర్గానికి సహకరించిన విల్లా యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోటలో వార్డు సభ విజయవంతం.

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




తూర్పు కోట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గురువారం తూర్పు కోట పోచమ్మ దేవాలయం ఆవరణంలో వార్డు సభ స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు సభ ప్రారంభోత్సవాన్ని తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ గీతంతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీల లో భాగంగా 6 గారంటీలలో గృహలక్ష్మి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను ఇందిరమ్మ పథకంతో ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ముందుకు వచ్చిందని అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు గార్ల సహకారంతో 37వ డివిజన్లో సుమారు 246 ఇండ్లు మంజూరు అయ్యాయని దీనికోసం ప్రభుత్వం 12 కోట్ల 30 లక్షల రూపాయలు అందిస్తుందని, అలాగే డివిజన్లో గృహ జ్యోతి పథకం కింద సుమారు 1132 గృహాలకు ఉచిత జీరో బిల్లు కరెంట్ అందిస్తుందని గత రెండు సంవత్సరాల కాలంలో ఒక్క 37 డివిజన్లోని సుమారు కోటి రూపాయలు ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లించిందని, అలాగే ప్రజలకు సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల మంజూరి, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజాపాలన ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తూ రేవంత్ రెడ్డి గవర్నమెంట్ అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పథకాలు ముఖ్యంగా ప్రతి కుటుంబానికి ఇందిరా ఇన్సూరెన్స్ పథకం మరియు కేజీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజన పథకం కూడా అందిస్తుందని అలాగే ఇప్పటికే అన్ని మహిళా గ్రూపులకు జీరో వడ్డీతో రుణాలు మంజూరు చేస్తుందని అంతిమంగా మహిళా గ్రూపుల్లో ఉండే మహిళలని స్వతంత్రంగా నిలబడే విధంగా ప్రభుత్వ భాగస్వామ్యంతో కుటీరా పరిశ్రమలు ఏర్పాటు చేయించి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యంతో ముందుకు పోతుందని అన్నారు. ప్రజా పాలన వార్డు సభ ముఖ్య ఉద్దేశం కూడా ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూనే అర్హులైనటువంటి లబ్ధిదారులు ఎవరైనా రానివారికి తిరిగి మళ్లీ దరఖాస్తులు పెట్టుకొని లబ్ధి చేకూర్చడం కోసమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ హారిక రెడ్డి, మెప్మా సీఈవో ప్రవీణ్, జిపిఓ నరసింహస్వామి, వార్డ్ అబ్జర్వర్ శ్రావణ్, వార్డ్ ఆఫీసర్ రవి తదితరులు పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం ప్రజల నుండి వినతులు, దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ సంగరబోయిన చందర్, బెడద వీరన్న, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మధు, లత, సీనియర్ నాయకులు హర్షం రాంబాబు, నలిగంటి అభినవ్, బంగారు శీను, ప్రభాకర్, కలకోట్ల కుమార్, కిరణ్, ప్రతాప్, రాజమల్లు, చుక్క రాజు,అభిషేక్, సిరబోయిన గిరి,బోలేశా, నరేష్, రాంబాబు, బరిగెల శ్రీనివాస్, సారంగపాణి, అరుణ్, పున్నం చందర్, ఏఎన్ఎం రాణి, అంగన్వాడి శోభ స్వర్ణ, రాజమల్లు, లతోపాటు ఆర్ పి లు, ఆశాలు, అంగన్వాడీలు, లబ్ధిదారులు, డివిజన్ ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొని వారి దరఖాస్తులు ఇవ్వడం జరిగింది.

# సీనియర్ నాయకుడిని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం ముత్తయ్యా, ఎర్రం అంజయ్య తల్లి ఇటీవల మరణించగా వారిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మ్యకల రవి మాజీ సర్పంచ్ కొండపల్లి వెంకటరమణారావు, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్త మహేష్ మాజీ ఉపసర్పంచ్ చిట్ల శ్రీనివాస్, అగ్రహారం దేవస్థానం మాజీ డైరెక్టర్ వనపట్ల నరసింహారెడ్డి, బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి, ఎర్రం రవీందర్, ఎర్రం శ్రీనివాస్, సీనియర్ నాయకులు విలాసాగర్ శేఖర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వనపట్ల రాజిరెడ్డి, ఎర్రం దేవయ్య తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అరవింద పబ్లిక్ స్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ రంగసాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూలులో గురువారం విద్యార్థులకు దంత వైద్య నిపుణులు డాక్టర్ వి సంధ్య ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మంది విద్యార్థుల దంతాలను పరిశీలించారు. వీరిలో సుమారు 20 మంది విద్యార్థుల దంత సమస్యలను గుర్తించి తదుపరి చికిత్స కోసం తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం ద్వారా అనుభవజ్ఞులైన దంత వైద్యులచే విద్యార్థులకు దంత ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. దీని వల్ల పిల్లలు చిన్నప్పటి నుంచే తమ దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడం నేర్చుకుంటారని తెలిపారు. డాక్టర్ వి సంధ్య మాట్లాడుతూ పిల్లలలో సాధారణంగా చిగుళ్ళ నుంచి రక్తం కారడం, చిగుళ్ల వాపు, పంటి నొప్పి, ఇన్ఫెక్షన్ల వంటివి వస్తుంటాయని వాటిని ప్రారంభంలోనే గుర్తించి అవసరమైన చికిత్సల ద్వారా నయం చేసుకోవాలని తెలిపారు. అలాగే పిల్లలు సరైన విధంగా పళ్లు తోముకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, రోజూ రెండు సార్లు బ్రష్ చేయడం వంటి మంచి అలవాట్ల గురించి విద్యార్థులకు




తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి దేవాలయము కాశిబుగ్గ లో.
# హనుమాన్ విజయోత్సవంను పురస్కరించుకొని 21 సార్లు హనుమాన్ చాలీసా కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం రోజు ఉ॥ 7:30 గంటలకు. హనుమాన్ విజయోత్సవం ను పురస్కరించుకొని 21 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిగిందిహనుమంతుడు సాధించిన విజయాలు, మహిమలు, సేవలను గుర్తు చేసుకుని ఆనందంగా జరుపుకొనేది విజయోత్సవం బస్వరాజు సారయ్య ఎం ఎల్ సి గారు,మరియు పూర్వఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, గుండేటి నరేంద్ర కుమార్ 20 డివిజన్ కార్పొరేటర్ గంటా రవీందర్ ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించారని అద్భుతంగా జరిగింది. హనుమాన్ చాలీసా పారాయణం లో,డాక్టర్ గోనె జగదీశ్వర్, మండల శ్రీ రాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం,బండారి భాస్కర్, బొమ్మగాని క్రిష్ణమూర్తి,ముడుతనపెల్లి సతీష్,, నాగమళ్ళ ఓంకారేశ్వర్,తోట బాలరాజుపాల్గొని పారాయణం నిర్వహించారు, ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ అద్భుతంగా జరిగింది.

# శ్రీ గోవిందరాజుల గుట్ట స్వామి పెద్ద రథోత్సవ ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గోవిందరాజస్వామి వారి పెద్ద రథోత్సవము గుట్ట కింది రథశాల వద్ద నుండి అర్చక స్వాముల పూజా కంకణ్యాలతో పూర్తి చేసుకుని దుష్టికుంభం పోసి స్థానాచార్యులు వేణుమాధవ్ స్వామి ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, ముఖ్య అర్చకులు వేణు స్వామి, అరుణ్, గోవిందు, హేమంతు, కిరణ్ మంత్రోచ్చారణలతో స్వామివారిని రథంపై కూర్చోబెట్టి అలంకరించారు శాసనమండలి డిప్యూటీ స్పీకర్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, ముఖ్య అతిథులుగా ఆలయ కార్యనిర్వాహ అధికారి అద్దంకి నాగేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చింతాకులు అనిల్ కుమార్, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో డప్పు సప్పులతో పెద్ద రథోత్సవం ప్రారంభించారు ,కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తరతరాల నుండి శ్రీ గోవిందరాజస్వామి సేవలో ఎవరికి లేని అవకాశంగా ముదిరాజులకు రథసారదులుగా రథోత్సవాన్ని ముందుండి నడిపించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అందరు కలిసికట్టు తమ తమ పనులను సైతం పక్కనపెట్టి ఈ ఐదు రోజులు స్వామివారితో ఊరేగింపులో



పాల్గొనడం అదృష్టంగా భావిస్తారు, ఈరోజు సాయంత్రానికి దుర్గేశ్వర స్వామి ఆలయం ముందు వరకు వెళ్లి నిద్ర చేస్తుంది. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజు రథసారథులు, ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బయ్య స్వామి , పులి రజనీకాంత్, అశోక్, విజయ్, కుమారస్వామి, రమేష్, రాజేందర్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాష్పాక సదానందం, ప్రకాష్, జారతి రమేష్, ఆలయ ధర్మకర్తలు గూడ శారద ,సత్య నారాయణ, నాగరాజు, గోవిందాద్రి సేవాదళ్ సభ్యులు మహిళలు యువకులు పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాలు అందరికీ అందాలి.

## ప్రజా పాలన కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన డివిజన్లో నిరుపేదలు సంక్షేమ పథకాలు అందాలని దరఖాస్తులు చేసుకున్న వారందరికీ అందకపోవడం వలన వారు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సి ఆర్ సి భవన్ లో జరిగిన వార్డు సభలో కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఎంతోమంది తమ స్థలంలో ఇల్లు నిర్మించుకుంటామని దరఖాస్తులు పెట్టుకుంటే అధికారులు వచ్చి పరిశీలించి వివరాలను కంప్యూటర్లో నమోదు ఆరు మాసాల క్రితం చేసుకున్న ఇంతవరకు ప్రొసీడింగ్ లు ఇవ్వలేదని జీరో కరెంట్ బిల్లు కొరకు సిఆర్సి భవన్లో దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది వరకు జీరో కరెంట్ బిల్లు రాలేదని అర్హులైన వారందరు మహానగర పాలక సంస్థ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సైట్ ఓపెన్ కావడం లేదని అధికారులు తెలియపరుస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రావడం లేదని తుఫాన్ వల్ల డివిజన్లోని డి కె నగర్ కుమ్మరి వాడలు మునిగిపోయిన వారందరికీ కుటుంబానికి 15000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామని కొందరికి ఇచ్చి 26 మందికి ఇంతవరకు బ్యాంకులో డబ్బులు జమ కాలేదని నిత్యం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇట్టి విషయాలను వార్డు సభ ద్వారా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడి వినతి పత్రంలను వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్ సూపర్వైజర్ పి అశోక్ లకు అందజేశారు.




# చెరువుల పునరుద్ధరీకరణకు ప్రత్యేక కార్యాచరణ.





## రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.

## చిన్న వడ్డేపల్లి చెరువు,ఉర్సు రంగసముద్రం చెరువులలో పూడికతీత పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి.

## మరో 5 పథకాలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని మంత్రి కితాబు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరం లో చెరువుల పునరుద్ధరీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగం గా వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ పట్టణాల్లో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అమృత్ 2.0.పథకం లో చెరువుల పునరుద్ధరీకరణ లో భాగం గా రూ.6 కోట్ల వ్యయం తో నగర పరిధిలోని చిన్న వడ్డేపల్లి చెరువు. ఉర్సు రంగసముద్రం చెరువులలో పునర్జీవన, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని,చెరువుల అభివృద్ధి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పర్యావరణ పరిరక్షణ, నగర సౌందర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో భాగం గా అట్టి పనులను చేపట్టి జలాశయాలను శుభ్రం చేసి ట్యాంక్ బండ్ తరహాలో తీర్చి దిద్దడం జరుగుతుందని అన్నారు. ఉర్సు రంగ సముద్రం చెరువు వద్ద నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ఈ చెరువుతో పాటు దేశాయి పేట చెరువు కు నిధులు మంజూరు చేయడం జరిగిందని సాధ్యమైనంత త్వరలో అట్టి పనులను పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. వివిధ రకాల అభివృద్ధి పనులకు ఇప్పటికే నిధులు మంజూరు ఇవ్వడం జరిగిందని కొన్ని పురోగతి లో కొనసాగుతున్నాయని, కొన్ని పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉందని అన్నారు. వివిధ డివిజన్ లలో పనులు పురోగతి దశలో కొనసాగుతున్నాయని వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రజల నుండి విజ్ఞప్తులు రాక ముందే అట్టి పనుల జాబితాను ముందస్తుగా సేకరించుకొని మేయర్ కమిషనర్ కలెక్టర్ ల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5 గ్యారంటీలను తీసుకోవడం జరిగిందని, ఇంటర్మీడియట్ స్థాయి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం అలాగే సి ఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని చేపట్టడం ప్రజలకు రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంతంలో ఉండడం వల్ల ఇందుకోసం ఈ ప్రాంత మహిళలకు కుట్టు మిషన్ లో శిక్షణను అందజేయడం జరుగుతుందని, టెక్స్ టైల్ పార్కులో రాబోయే కొత్త కంపెనీలలో మహిళలకు కుట్టు మిషన్ యందు శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఇందుకోసం వారికి శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగిందని అన్నారు. అధునాతన సాంకేతిక తో పనిచేసే కుట్టు మిషన్ల పై శిక్షణను అందజేయడం వల్ల ఈ శిక్షణ వారికి భవిష్యత్తులో ఆదాయ వనరుగా మారుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణతో నగరంలో పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా ప్రజలకు శుభ్రమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ పనులు నగరాభివృద్ధికి దోహదపడతాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ హన్మకొండ జిల్లా ల కలెక్టర్ లు డా.సత్య శారద, చాహత్ బాజ్ పాయ్ కార్పొరేటర్ లు సురేష్ జోషి మరుపల్ల రవి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి రాత్రి నుంచి రెండు రోజులపాటు మీ సేవలు బంద్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో శుక్రవారం రాత్రి నుంచి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ కోసం ఈ తాత్కాలిక అంతరాయం ఏర్పడుతుందని మీసేవ నిర్వాహకులు తెలిపారు. కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కావడానికి 36 గంటల సమయం పట్టనుంది. శనివారం, ఆదివారం సెలవులు కావడంతో, మీసేవలు సోమవారం ఉదయం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని నిర్వాహకులు ప్రజలకు సూచించారు.



# పోలీస్ డ్యూటీ మీట్ లో రాణించిన పోలీస్ పి .ఆర్. ఓ మోహన కృష్ణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

69వ జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి. ఆర్. ఓ మన్నవ మోహన కృష్ణ రాణించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నగరంలో మార్చ్ 29 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పి. ఆర్. ఓ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కాభిస్టేబుల్ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ టీం విభాగంలో రాణించడంతో ఈ పోటీల్లో తెలంగాణ పోలీస్ ఫోటో గ్రాఫర్స్ టీం రెండవ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు సంబంధించి శుక్రవారం రాత్రి నాగ్ పూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ముగింపు వేడుకల్లో కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి నిత్యానంద రాయ్ చేతుల మీదుగా మోహన కృష్ణ, కోచ్ జయరాజ్, కానిస్టేబుల్ రాజశేఖర్ తో కలసి ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు.

ఈ సందర్భంగా ఈ పోటీల్లో రాణించిన మోహన కృష్ణ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఇతర పోలీస్ సిబ్బంది అభినందించారు.





# శివాజీ మహారాజ్ చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుంది.

శివాజీ సేనా ప్రతినిధి రావుల నరేష్.

రంగశాపేటలో శివాజీ మహారాజ్ వర్ధంతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



శివాజీ మహారాజ్ చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుందని శివాజీ సేనా ప్రతినిధి రావుల నరేష్ అన్నారు. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాలకు ప్రతీక అయిన చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని శుక్రవారం దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అందులో భాగంగా వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో ఆరెకటిక సంఘం, రంగశాయి పేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావుల్కార్ నరేష్ మాట్లాడుతూ.. 1680లో ఏప్రిల్ 3 నా పరమపదించిన శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకుంటున్నామని అన్నారు. మహారాష్ట్రలోని రాయగఢ్ కోటలో ఉన్న ఆయన సమాధి వద్ద రాజకీయాలకు పార్టీలకు అతీతంగా దేశం భక్తులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు

శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యం, నాయకత్వం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్యం సాధన కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు .పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు శివాజీ మహారాజ్ జీవితం, విలువలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎలా బ్రతుకాలో తండ్రి నేర్పితే ఎలా మరణించాలో కొడుకు శంబాజీ నేర్పించి భారతీయ సంస్కృతి, వారసత్వన్ని నాశనం కాకుండా అడ్డుపడిన యోధులకు దేశం ఎప్పుడు రుణ పడే ఉంటుందని అన్నారు. త్వరలోనే శివాజీ, శంబాజీ మహారాజ్ ల విగ్రహాలను ప్రతిష్టించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల నవీన్,కొట్టె వినయ్ కుమార్, రావుల సురేష్, మండల మొగిలి,దేవులపల్లి శ్రీనాథ్, కర్నె రవీందర్, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, రావుల మహేష్, శివగణేష్, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 42 వడివిజన్ లో గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన వార్డు గ్రామ సభ.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక వైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.శుక్రవారం రోజున 42 వడివిజన్ రంగశాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన వార్డు (గ్రామ) సభ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మన 42 వ డివిజన్లో ఇప్పటివరకు 166 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడం జరిగినదని, ఇంకా కూడా మంజూరు అయ్యేటివి ఉన్నాయని, అంతేకాకుండా 1304 మంది వృద్ధులు, వితంతు, వికలాంగుల పెన్షన్లను అప్రూవల్ చేయించి పెట్టామని త్వరలోనే ప్రభుత్వం వాటిని మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి ల సహకారంతో అభివృద్ధి విషయంలో డివిజన్లో జఌ రోడ్లు, డ్రైనేజీలు దాదాపు పూర్తి చేయించడం జరిగినదని తెలిపారు. మంత్రి సహకారంతో మిగిలిపోయిన పనులను పూర్తి స్థాయిలో మంజూరు చేయిస్తామని అన్నారు.

ఈ వార్డు సభలో డివిజన్ అధికారి మధు, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దామెరకొండ కర్ణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, స్థానిక పెద్దలు ముత్తినేని రామమూర్తి, బోలుగొద్దు అనిల్, పాలకుర్తి సుమన్, అవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, కర్ర కుమార్, జింక రమేష్, పాల రంజిత్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, బండ్ల ప్రవీణ్, కంచ మల్లయ్య, మునుకుట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, అంబటి రమ, శానిటరీ జవాన్లు అశోక్, ప్రణీత్ లతో పాటు మెప్మా కు చెందిన ఆర్పీలు, ఓ బి లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, విద్యుత్ సిబ్బంది ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


# ముక్కోటి దేవతల నిలయం గోమాత.

ములుగు రోడ్డులోని వాసవీ క్షేత్రం గోశాలలో పుంగనూరు నానో ఆవులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ముక్కోటి దేవతల నిలయం గోమాత అలాంటి గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించిన పుణ్యఫలం లభిస్తుంది. శాస్త్ర ప్రకారం మన భారతీయులు గృహ ప్రవేశాలు, వివాహ వేడుకలు, ఇత్యాది పూజా కార్యక్రమాల్లో గోమాతకు పూజలు చేస్తూ, గో ప్రదక్షిణలు చేస్తూ మన సనాతన హైందవ సాంప్రదాయాలను నేటికీ పాటిస్తూ పరిరక్షిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివాహాలు, గృహ ప్రవేశాలకు గోపూజలు, ప్రదక్షిణల కోసం నిత్యం ఆవులను అద్దె చెల్లిస్తూ దూర ప్రాంతాలకు కష్టంగా తరలిస్తూ తిరిగి యథా స్థానానికి తరలించడం ఆనవాయితీగా వస్తోంది. ఇది గమనించిన వాసవిమాత చారిటబుల్ ట్రస్ట్ వారు ఒక అడుగు ముందుకేసి ఏ ప్రాంతానికైనా సునాయాసంగా తరలించేలా 2 పుంగనూరు నానో ఆవులను కొనుగోలు చేశారు.

అందరికీ గోమాత ఆశీస్సులు గోమాత ఆశీస్సులు అందరికీ అందాలనే సత్సంకల్పంతో పుంగనూరు ఆవులను రాజమండ్రి సమీపంలోని రామవరం గ్రామంలో కొనుగోలు చేసి హన్మకొండ ములుగు రోడ్డులోని వాసవి క్షేత్రంలో ఉంచినట్లు వాసవిమాత చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి అంచూరి శ్రీనివాస్ తెలిపారు. వీటి ఎత్తు 24 అంగుళాలు మాత్రమే ఉండటం వల్ల వివాహ, గృహప్రవేశ వేడుకలకు శుభ కార్యాలకు వీటిని సునాయాసంగా తరలించవచ్చని ఆయన తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరైనా శుభ కార్యాలకు, పూజలకు గోమాత కావలసిన వారు 9849549468 నెంబర్ లో తమను సంప్రదించాలని అంచూరి శ్రీనివాస్ కోరారు.



# శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న

28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



చరిత్రకు నిలయమైన శ్రీ గోవిందరాజ స్వామి రథోత్సవం రెండో రోజు దుర్గేశ్వర స్వామి ఆలయం మీదుగా పిన్న వారి వీధి చిన్న కోనేల ఎల్లం బజారు నుండి సాయంత్రం వరకు మెయిన్ రోడ్డు సత్య హాస్పిటల్ వరకు చేరుకోనుంది, ఆలయ కార్యనిర్వాహన అధికారి అద్దంకి నాగేశ్వరరావు ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్ పర్యవేక్షణలో వైభవంగా పురవీధుల గుండా స్వామి వారి రథ యాత్ర కొనసాగుతుంది, స్థానిక కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ లు స్వామివారికి వస్త్రాలు సమర్పించి పాదయాత్రలో పాల్గొన్న ముదిరాజులకు అర్చక స్వాములకు కండువాలు కప్పి సత్కరించారు, కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ గోవింద ల రదయాత్రలో ఎంతో విశేషం ఉందని అన్నారు, పూర్వం నుండే సకల కులాల వారిని సంఘటిత చేయడంలో స్వామివారి రథయాత్ర అద్భుతం అని పేర్కొన్నారు, వడ్రంగి వారు రథానికి మరమ్మత్తులు చేస్తారు ,పద్మశాలీలు నూతన వస్త్రాలు, మేర వాళు కుడుతారు, కుమ్మరి వారు కొత్త కొండలతో దృష్టి అన్నం వండుతారు, రజకులు దృష్టి తీస్తారు, మున్నూరు కాపులు రథానికి తాడులు కడతారు, కురుమలు పూలదండలు తెస్తారు ,మాదిగలు డప్పు మోతలు మోగిస్తారు, కుమ్మరి వారు రథచక్రాల బిగింపు చేస్తారు, ముదిరాజులు రథసారదులుగా ముందుండి పురవీధుల మీదగా ఊరేగింపు చేస్తారు, ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ రథసారథులు పద్మ శ్రీనివాస్, మహేష్ వలసకూరి గోపి యాట వీర ప్రతాప్, గుండ్ర చందర్, గణేష్ ,నర్ర రాజేష్, శివ, పొన్నాల వేణు, నరహరి బాలు, కూరాకుల అరుణ్, నవీన్, మాధవ్, శశిధర్, బబ్లు సంగినేని దేవేందర్, శివ, చెమ్మలసాగర్ ,వెంకట్, బల్సుకురి రాజేందర్, కిరణ్, అఖిల్, కేశవ్, చింతాకుల రాజకృష్ణ, భీష్ కుమార్, జేట్టబోయిన రమేష్, ప్రభాకర్, కిరణ్, సన్నీ, యాట, రాకేష్, ఉమేష్, తదితరులు మరియు చాత్తాద శ్రీ వైష్ణవ అర్చక బృందం గోవిందరాజస్వామి ఆలయం వారు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పని చేసే నాయకులకి, కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుంది..

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

పార్టీ తల్లి లాంటిదని పార్టీ కంటే వేరే ఎవరు ఎక్కువ కాదని పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తే వ్యక్తిగత అభివృద్ధి కూడా సాధ్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కూకట్పల్లి నియోజకవర్గం నుంచి స్థాయిలో వివిధ స్థాయిలో పదవులు పొందిన 11 మంది నాయకులతో పాటు వివిధ పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన శుక్రవారం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జిల్లా పార్టీ పదవుల్లో నియామకం కోసం నియోజకవర్గంలో కులాలు, మతాలు, సీనియారిటీ సిన్సియారిటీ హానెస్టీ వంటి ఎన్నో గుణగణాలను పరిగణలోకి తీసుకొని పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీ తీవ్రకష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీని విడవకుండా పార్టీ కోసం కష్టపడి నాటి అధికార పక్షాన ఎదిరించి నిలబడి కేసులను తట్టుకొని పోరాటం చేసిన వారిని పార్టీ తప్పకుండా గుర్తుపెట్టుకుంటుందన్నారు. పదవులు పొందిన వారు సైతం భవిష్యత్తు లో పార్టీ కోసం సైనికుల మాదిరి కష్టపడి పని చేయాలని సూచించారు .ఇదే తరహాలో మన నాయకుల పనితీరు కొనసాగితే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లను పార్టీ గెలిచి తీరుతుంది అన్నారు పార్టీ ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గ ఇన్చార్జిగా అందర్నీ సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని అందరికి అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.



## మియాపూర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం..

### ఏప్రిల్ 19న ప్రగతి ఎంక్లేవ్ పార్క్‌లో మహా కార్యక్రమం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మియాపూర్ బాలాజీ నగర్ బస్తి పరిధిలోని మియాపూర్ విలేజ్, ప్రగతి ఎంక్లేవ్, అరబిందో కాలనీ, దత్త సాయి ప్రాంతాల ప్రజల ఐక్యంతో, వచ్చే ఏప్రిల్ 19వ తేదీన ప్రగతి ఎంక్లేవ్ పార్క్‌లో "హిందూ సమ్మేళనం" ఘనంగా నిర్వహించేందుకు ప్రముఖులు నిర్ణయం తీసుకున్నారు.ఈ మహా కార్యక్రమం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించబడుతుండగా, ప్రాంతీయంగా విశేష ఉత్సాహం నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక ప్రముఖులతో కూడిన తాత్కాలిక కమిటీ ఏర్పాటైంది. కమిటీ సభ్యులు..ఎ.రామప్రభూ, బండారు మోహన్ ముదిరాజ్, యలమంచి ఉదయ్ కిరణ్, సమ్మేట ప్రసాద్, భాస్కర్ గౌడ్ రాచమల్ల, సతీష్ గౌడ్, శ్రీశైలం ముదిరాజ్, పల్లె మురళి, నడిమిటి కృష్ణ, కేశవ రావు , లోకేష్, రవి కృష్ణ, శ్రీమతి దుర్గ మోహన్, మన్నే నరేందర్ ముదిరాజ్, అమర్ చంద్, బండారి రాఘవేంద్ర, రాజశేఖర్, స్వామి, షెల్లా అశోక్ కుమార్, శ్రీ రెడ్డి, సుబ్బారావు, తాండ్ర రామచందర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, అమ్మర్, పరమేశ్వర్, గోల్కొండ వెంకటేష్ తదితరులు.కార్యక్రమ ముఖ్యాంశాలు: స్వామీజీ,ప్రముఖ వక్తల ఆధ్యాత్మిక ప్రవచనాలు. హనుమాన్ చాలీసా సామూహిక పఠనం సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలలో విజేతలకు బహుమతుల ప్రదానం.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



## త్యాగం చేసిన ప్రేమ సిలువపై వెలిగిన ఆశ మన జీవితాలకు మార్గం

### చిట్టిగిద్ద మెథడిస్ట్ మందిరం లో ఘనంగా శుభ శుక్రవార ఆరాధన

ముఖ్య అతిథులుగా రెవరెండ్ బెంజ్మెన్ పాల్గొన్నారుసంఘాపరి మోజెస్‌లిసిలువలో పలికిన 7 మాటలునిల గిరి వార్తవికారాబాద్ జిల్లా ప్రతి నిది నవాబ్ పేట్ మండలం మొదటి మాట :తండ్రి వీరేమిచేయుచున్నారో వీరేరుగరు గనుక వీరిని క్షేమించుము రెండవ మాట:నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువానెను మూడవ మాట:అమ్మ ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను నాల్గవ మాట:యేసు నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి ఐదవ మాట:యేసు నేను దప్పిగొనుచున్నాననేను ఆరవ మాట:యేసు సమాప్తమైనదనీ చెప్పి తలవంచి ఆత్మను విడిచేను ఏడవ మాట:యేసు తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను 7 మాట చెప్పిన వారు ఆనందం. రాంచేందర్. సురేందర్ సుధాకర్ రాజు దేవయ్య ఆనందం భక్తులు అందరు కలిసి అంగరంగవైభావంగా జరుపుకున్నారు దేవుడు అందరినీ సంఘ కాపరి ఆశీర్వాదం ఇచ్చి అందరిని దీవించును గాక ఆమెన్



## దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రాదీ) మధు మోహన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు మరియు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు."అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్ మరియు జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలు

### మల్కాజిగిరి నియోజకవర్గ కురుమ సంఘం ఆధ్వర్యంలో నివాళులు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు, వీరనారి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమురయ్య కురుమ 99వ జయంతి వేడుకలు మల్కాజిగిరి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి.?మల్కాజిగిరి నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు జోగు వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని సంతోషిమా చౌరస్తాలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసినాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు ?బాలలింగం (బీజేపీ రాష్ట్ర నాయకులు)?ప్రొఫెసర్ అయిల చంద్రయ్య కురుమ?పిట్టల శ్రీనివాసు (కాంగ్రెస్ నాయకులు)?వగ్గు చంద్రశేఖర్ రావు కురుమ (రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు)?చేగూరి రామ్మోహన్ కురుమ (సిటీ ఉపాధ్యక్షులు)?ఆసర్ల శ్రీకాంత్ కురుమ (రాష్ట్ర కురుమ యువత కార్యదర్శి),? జోగు కుమారస్వామి, పేర్నె ఆంజనేయులు, వగ్గు మురళి కృష్ణ, చిందం శ్రీనివాస్, పరంధాములు, గుత్తి రాంచందర్, దయ్యాల రవి, కొమరయ్య, జంగయ్య, జోగు శ్రీనివాస్, బీరప్ప, రాములు, ఆంజనేయులు, అనిల్, వగ్గు సత్తయ్య, మల్లేష్, నాగరాజు, శివకుమార్, యాదగిరి, క్రాంతి, శేఖర్, నరేష్, శ్రీకాంత్,



చంటి, నరేందర్, మల్లేష్, సతీష్, శ్యామ్, సంపత్, రాము, వెంకటేష్ తదితరులు. ? కరణం గోపి, కిరణ్ రజక, రాజు గౌడ్, బాలరాజ్ యాదవ్, సాంబ రాజు ముదిరాజ్, పిట్టల భాస్కర్, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్‌లో "వైజయంతి సిల్క్స్" ఘనంగా ప్రారంభోత్సవం

### అందుబాటు ధరల్లో సామాన్యులకు పట్టు చీరలు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 3):**

ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ 'కాంచీపురం వైజయంతి సిల్క్స్' తన ప్రస్థానంలో మరో మైలురాయిని అధిగమించింది. చందానగర్, రాజమండ్రి శాఖల విజయవంతమైన నిర్వహణ అనంతరం, తన మూడవ సరికొత్త బ్రాంచ్‌ను దిల్ షుక్ నగర్ సమీపంలోని సరూర్ నగర్ రోడ్, శారదా టాకీస్ వద్ద అత్యంత వైభవంగా శుక్రవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరూర్ నగర్ లో పెళ్లి పట్టు చీరల ప్రత్యేక షోరూమ్ వైజయంతి సిల్క్స్ ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. వారు వ్యాపార రంగంలో మరింత ఎదిగి.. మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. షోరూమ్ యజమాని నాగార్జున మాట్లాడుతూ.. వినియోగదారుల నమ్మకమే తమ ఎదుగుదలకు మూలమని పేర్కొన్నారు. ముఖ్యంగా పెళ్లి పట్టు చీరలకు ప్రత్యేక గుర్తింపు పొందిన వైజయంతి సిల్క్స్, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని అత్యుత్తమ నాణ్యత గల వస్త్రాలను అతి తక్కువ ధరలకే అందిస్తున్నట్లు తెలిపారు. కంచి పట్టు వైభవాన్ని సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం సంస్థ భారీ ఆఫర్లను ప్రకటించింది. రూ.20,000 కొనుగోలుపై 100 మిల్లీ గ్రాముల బంగారు నాణెం, రూ.10,000 కొనుగోలుపై 5 గ్రాముల వెండి నాణెం ఉచితంగా అందజేయనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. కేవలం రూ.99 నుండే చీరలు ప్రారంభం కావడం ఇక్కడి ప్రత్యేకత అని.. అలాగే



రూ.149లకే రెడీమేడ్ బ్లౌజులు, రూ.1000 విలువైన చీరలు కేవలం రూ.299కే, రూ.2500 విలువైన ఫ్యాన్సీ చీరలు కేవలం రూ.999కే అందిస్తున్నామన్నారు. అత్యాధునిక డిజైన్లు, సంప్రదాయ పట్టు వస్త్రాల మేళవింపుగా వెలిసిన ఈ షోరూమ్‌ను సందర్శించి, ప్రారంభ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా యాజమాన్యం కోరింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్, యువ నాయకులు గండి సన్నీ యాదవ్, బర్ల శివరాం, సంబు రాములు, విశాల్ గౌడ్, బిల్డింగ్ యజమాని సంజుయాదవ్,మహేందర్ యాదవ్, విక్కీ, ప్రదీప్, బైర శంకర్,రాములు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్‌పేట్‌లో ఘనంగా 'లక్కీ బేకరీ' ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

పెద్ద అంబర్‌పేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'లక్కీ బేకరీ'ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. నిర్వాహకుడు, మాజీ కౌన్సిలర్ పసుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి బేకరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు అందుబాటులోకి ఇలాంటి నాణ్యమైన ఆహార సంస్థలు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. కస్టమర్లకు ఎల్లప్పుడూ నాణ్యమైన, రుచికరమైన ప్రొడక్ట్స్‌ను అందించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. వారు వ్యాపారంగంలో మరింత ఎదిగి ముమ్ముందు మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లక్కీ బేకరీ నిర్వాహకులు పసుల రాజేందర్ మాట్లాడుతూ.."గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద అంబర్‌పేట్ లోని కోహెడ చౌరస్తాలో లక్కీ బేకరీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. ఇప్పుడు కస్టమర్ల సౌకర్యార్థం మా స్వంత భవనంలోకి బేకరీని మార్చడం జరిగింది. గతంలో మాపై చూపించిన ఆదరాభిమానాలను ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాము. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అన్ని రకాల బేకరీ ఐటమ్స్‌తో పాటు, ఆర్డర్‌పై వివిధ రకాల కేకులను కూడా అందిస్తున్నాము. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. " అని తెలిపారు. త్వరలో ఇబ్రహీంపట్నంలో మరో బ్రాంచీని ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ లు సిద్ధంకి కృష్ణారెడ్డి ,విద్యా విజేందర్ రెడ్డి ,పండుగల జయశ్రీ రాజు, బుర్ర సురేష్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## సీనియర్ నాయకుడిని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు పైడి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు వెంగళ శ్రీకాంత్ గౌడ్, క్రాంతి కుమార్, వాసాల శ్రీనివాస్, మారం కుమార్, కొండ కనుకయ్య, అంజద్ పాషా నరాల దేవేందర్, చేపూరి రవీందర్ సందీప్, పోతు అనిల్ కుమార్ సుంకపాక రాజు పెద్ది రాజు పబ్బ మహేష్, నాగుల రాము గౌడ్ మెండే రాజు మణికంఠ ప్రేమ్ చారి గోపు మధు తదితరులు ఉన్నారు

